

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 14, ఏప్రిల్ 2025 | 16 పేజీలు




## దృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్న జానారెడ్డి

దమ్ము.. ధైర్యం ఉంటేనే మంత్రి పదవి ఇవ్వాలి

ఘాటైన ఆరోపణలు చేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

2వ పేజీలో..

# పైలట్ పద్ధతిలో.. భూ భారతి

## నేడు పోర్టల్ ప్రారంభం

## క్రమానుగతంగా బలోపేతానికి చర్యలు

ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కటి ఒక్కటిగా అమలు చేస్తూ వస్తుంది. ఇప్పటికే ఆరు గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి గృహ జ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ గృహాలు తదితర పథకాలను అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పథకాన్ని కూడా ప్రవేశపెట్టి దేశవ్యాప్తంగా అందరి ఆదరణ పొందింది. ఈ క్రమంలోనే భూ పరిపాలనలో నూతన అధ్యాయానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. శాసనసభ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో కలుపుతామని భూభారతి చట్టాన్ని అమలు చేస్తామని ఎన్నికల సభల్లో ప్రజలకు హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని విస్మరించకుండా అమలు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఈ నేపథ్యంలో నేడు రాష్ట్రవ్యాప్తంగా భూభారతి చట్టాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ చట్టాన్ని నేడు ప్రారంభించనున్నారు.

- భూభారతిపై రైతులకు అవగాహన సదస్సులు
- ఇక ధరణికి మంగళం
- ఇచ్చిన హామీ అమలు చేస్తున్న ప్రభుత్వం
- భూ పరిపాలనలో నూతన అధ్యాయానికి శ్రీకారం
- నేడు భూభారతి పోర్టల్ ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

పైలట్ పద్ధతిలో రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి పోర్టల్ అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ అధికారులకు ఆదేశాలు కూడా జారీ చేసింది. గత ప్రభుత్వము ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ విషయంలో ఎన్నో ఆరోపణలు వచ్చాయి. సదర్ పోర్టల్ నిర్వహణలో లోపాలు చోటుచేసుకున్నాయని రైతులు తీవ్రంగా నష్టపోయారని విమర్శలు వచ్చాయి. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మొదటి నుంచి ధరణి పోర్టల్ ను వ్యతిరేకిస్తూ వచ్చారు. అన్నట్లుగానే ధరణి పోర్టల్ కు మంగళం పాడి భూభారతి పోర్టల్ ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ప్రజలకు ఇచ్చిన హామీని నిలుపుకుంటుంది. ధరణి స్థానంలో సులభమైన భూభారతి పోర్టల్ ఎంతో ప్రాధాన్యత

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

2 లో..




# అకాల వర్షాలతో.. ఆగమాగం





- కుండ పోతగా కురిసిన వర్షాలు
- నేలరాలిన పండ్ల తోటలు తడిసి
- ముద్దయిన ధాన్యపురాశులు

వివరాలు లోపలి పేజీల్లో..

అకాల వర్షాలతో ఉమ్మడి జిల్లాలో రైతాంగం ఆగం మాగం అయింది. ఇప్పటికే ఇటీవల అకాల వర్షం కురిసి అన్నదాతలకు కడగళ్ల మిగిల్చిన సంఘటన తేరుకోక ముందే ఆదివారం సాయంత్రం తిరిగి కురిసిన వర్షాలు అన్నదాతలను కుదిపేశాయి .ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని కోత కోసే సమయంలో అకాల వర్షాలు వెంటాడడంతో అన్నదాతలు కన్నీరు మున్నీరురుగా విలపిస్తున్నారు. కంటికి రెప్పలా కాపాడుకొని కళ్ళంలోకి చేర్చిన ధాన్యపురాశులు అకాల వర్షాలతో తడిసి ముద్దవ్వడంతో రైతులు తీవ్ర ఆవేదనకు  గురవుతున్నారు.

# జిల్లాలో డీజేలు పూర్తిగా నిషేధం



13వ పేజీలో..

అనుమతి లేకుండా సమావేశాలు నిర్వహిస్తే చర్యలు : ఎస్పీ నరసింహ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ప్రజల భద్రత, శాంతిభద్రతల దృష్ట్యా సూర్యాపేట జిల్లాలో 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉన్నది, పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించరాదు కచ్చితంగా పోలీసుల అనుమతి తీసుకోవాలి, అనుమతులు లేకుండా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని జిల్లా ఎస్పీ నర్సింహ ప్రకటనలో తెలిపారు.

# ఆకస్మిక సెలవుపై వెళ్లిన డీసీఓ

2 లో..

- అక్రమాలపై విచారణకు ఆదేశించినందుకేనా ?
- చర్చనియాంశంగా మారిన డీసీవో సెలవు వ్యవహారం
- అక్రమాల విచారణ కథ కంచికేనా ?

భువనగిరి, ప్రభాతవార్త :

అవినీతి అక్రమాల ఆరోపణలపై నిగ్గు తేల్చాల్సిందేనంటూ జిల్లా డీసీవో విచారణకు ఆదేశించిన మరునాడే సెలవుపై వెళ్ళడంతో జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఆర్థికంగా చితికిపోయిన సహకార సంఘాలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల బాధ్యతలను అప్పగించింది. తూకం వేసి ధాన్యాన్ని మిల్లులకు ఎగుమతి చేసినందుకు ప్రతి సహకార సంఘానికి

## పైలట్ పద్ధతిలో భూ భారతి

**(మొదటి పేజీ తరువాయి..)**

సంతరించుకుందని ప్రభుత్వం అంటుంది. వెంటనే రిజిస్ట్రేషన్లు , ముటేషన్ లు చేసుకోవచ్చని గ్రామాల్లో రెవెన్యూ సేవలు పునరుద్ధరణ జరుగుతుందని ప్రభుత్వం అంటుంది. అంతేకాకుండా రైతుల సమస్యలు పరిష్కారానికై అప్పీల్ వ్యవస్థ ప్రత్యేక టోల్ నెంబర్ హెల్ప్ డెస్క్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నారు. భూ సేవలు పారదర్శకంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించి భూభారత చట్టాన్ని ప్రవేశపెట్టింది. ముందుగా రాష్ట్రంలోని మూడు మండలాలలో ఈ పోర్టల్ అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ తర్వాత ప్రజల నుంచి వచ్చే సలహాలు, సూచనలు, సమస్యలను తెలుసుకొని క్రమానుగతంగా పోర్టల్ బలోపేతం చేసేందుకు ప్రభుత్వము, అధికారులు నిర్ణయించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నారు. శనివారము హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూభారతి గృహ నిర్మాణ శాఖల పై సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు భూభారతి పోర్టల్ ప్రారంభానికి రంగం సిద్ధం చేస్తున్నారు. భూభారతి ప్రారంభించే మూడు మండలాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో కలెక్టర్ల ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించి భూభారతిపై అవగాహన కల్పించనున్నారు. రైతుల సూచనలను పరిగణలోకి తీసుకొని అమలు చేయనున్నారు. ఎప్పటికప్పుడు పోర్టల్ ను కూడా అప్డేట్ చేయనున్నారు. ఇది ఇలా ఉండగా ధరణి పోర్టల్ ను భారత రాష్ట్ర సమితి ప్రభుత్వము 2020 అక్టోబర్ 29న రాష్ట్రంలో ప్రారంభించింది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ధరణి పోర్టల్ ప్రారంభించింది తెలంగాణ రాష్ట్రంలోనే. ప్రభుత్వంలో పారదర్శకత సామర్థ్యాన్ని పెంచడంతోపాటు భూమి రిజిస్ట్రేషన్లు ,మ్యుటేషన్లు, ఆస్తుల బదిలీలకు జవాబుదారి తనం సురక్షితమైన ఇబ్బందులేని ప్రజలకు సేవలు అందించడం ఈ పోర్టల్ ఉద్దేశం. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో లసుగులు తొలగించటం భూమి ఆస్తి సంబంధించిన సమాచారాన్ని ఆన్లైన్లో పొందుపరచడం వ్యవసాయ భూముల నమోదు వారసత్వం విభజనను సర్లే గుర్తించేయటానికి రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొద్ది నిమిషాల్లోనే పూర్తి చేసేందుకు ప్రజలకు ఈ పట్టాదారు పాస్ బుక్స్ భూ యజమానులకు నిమిషాల్లోనే అందించడం ధరణి పోర్టల్ లక్ష్యం. అవినీతిని కూడా నిర్మూలించి భూ పరిపాలన వ్యవస్థను పటిష్టం చేసేందుకు ధరణి పోర్టల్ ను గత ప్రభుత్వము ప్రవేశపెట్టి ప్రారంభించింది. కానీ పలు సమస్యలు ఏర్పడడంతో రైతులు ఇబ్బందులకు గురయ్యారు. పట్టా భూమి ప్రభుత్వ భూమిగా ధరణి పోర్టల్ లో చూపించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. సర్వే నెంబర్లు తప్పుగా ఉండటము, యాజమాన్య హక్కు భూములపై ఎవరికి ఉన్నాయో అనే విషయంలో కూడా పలు లోపాలు చోటు చేసుకోవడంతో ధరణిపై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. తప్పులను సవరించుకునేందుకు నెలల తరబడి రైతులు ఎదురు చూశారు. తాసిల్దార్, కలెక్టరేట్ కార్యాలయాలు చుట్టూ రోజుల తరబడి తిరిగిన సంఘటనలో అనేకం. ఈ క్రమంలో రైతుల అవస్థలను గమనించిన కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ విషయంలో అసంతృప్తి ని వ్యక్తం చేసే రైతులకు న్యాయం చేసే దిశగా చర్యలు చేపట్టింది. గత ప్రభుత్వము వీఆర్వోల వ్యవస్థను రద్దు చేయగా తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వము గ్రామాల్లో వీఆర్వోల వ్యవస్థను తిరిగి పునరుద్ధరించే చర్యలు చేపట్టింది. భూభారతి చట్టంపై గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాలని ప్రభుత్వము నిర్ణయించిన నేపథ్యంలో వీఆర్వోలు ప్రస్తుతము ఎంతగానో ఉపయోగపడనున్నారు. వారి ఆధ్వర్యంలోనే జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో గ్రామాల్లో అవగాహన సదస్సులు జరగనున్నాయి. భూ పరిపాలనలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకురావాలని ఉద్దేశంతోనే ప్రభుత్వము భూభారతి చట్టాన్ని పకడ్బందీగా క్రమానుగతంగా అమలు చేసేందుకు నిర్ణయించింది. ఇప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా ధరణి పోటల్లో వేల సంఖ్యలో భూ సమస్యలకు సంబంధించి ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కూడా నేటికీ సమస్యలు పరిష్కారం కాక రైతులు తాసిల్దార్, కలెక్టర్, కమిషనరేట్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అయినప్పటికీ నెలల తరబడి భూ సమస్యలు పెండింగ్లోనే ఉంటున్నాయి. పట్టా భూమి ప్రభుత్వ భూమిగా ధరణి పోర్టల్ లో చూపిస్తే సవరించేందుకు నానా అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వము తీసుకున్న నిర్ణయము భూభారత చట్టం ద్వారా ప్రయోజనం కలుగుతుందని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మంత్రులు, శాసనసభ్యులు అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో వెనకకు వచ్చే సమస్య లేదని ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు భూభారత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని వారు అంటున్నారు. భూభారతి చట్టం లక్ష్యాలను కూడా ప్రభుత్వము, రెవెన్యూ శాఖ అధికారులు వివరించారు. భూభారతిని ప్రారంభించిన తర్వాత గ్రామాల్లో రైతులతో అవగాహన సదస్సులు నిర్వహించి మరింత అవగాహన కల్పించనున్నారు. దీంతో రైతుల సందేహాలు కూడా నివృత్తి కానున్నాయి. ప్రభుత్వము చారిత్రాత్మకమైన నిర్ణయాలను తీసుకొని అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంటున్నారు.

## దృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్న జానారెడ్డి

**భువనగిరి, ప్రభాతవార్త**

విపక్షాలను ఎదుర్కొనే ధమ్ము.. ధైర్యం.. చరిస్మా ఉన్న తనకు అధిష్టానం గుర్తిస్తే మంత్రి వర్గంలో చోటు కల్పించాలని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం చౌటుప్పల్ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న సందర్భంగా మంత్రి పదవిపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు ఆయన చేశారు. మహాభారతంలో దృతరాష్ట్రుడి లాగా జానారెడ్డి వ్యవహరిస్తున్నారని, తన కుటుంబంలో ఒకరు ఎమ్మెల్యే, మరొక్కరు ఎంపీగా ఉన్నారన్న ఆలోచనలు మర్చిపోయి తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుకుంటున్నారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. కన్న తల్లిలాంటి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని దశాబ్దాల తరబడి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ ప్రజలకు ఇచ్చిన ఆంకాంక్షలను నెరవేర్చేందుకు ఒకరు మంత్రి పదవిని త్యాగం చేస్తే మరొక్కరు తెలంగాణ ప్రజల డిమాండ్లను నెరవేర్చాల్చిందేనంటూ పార్లమెంట్‌లో పార్టీ అధిష్టానాన్ని దిక్కరించారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు అధిష్టానం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, నిరంతరం ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రిపై దుష్ప్రచారం చేస్తున్న విపక్షాల వైఖరిని ఎండగట్టే సత్తా ఉన్న తన లాంటి వ్యక్తికి మంత్రి పదవి రాకుండా అడ్డుకోవడం దురదుష్టకరమన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతి పార్లమెంట్ నియోజవకర్గంకు ఒక మంత్రికి ఇంచార్జీ ఇచ్చినా అనేక స్థానాలను కాంగ్రెస్ పార్టీ కోల్పోందని, తాను ఒక ఎమ్మెల్యే అయినప్పటికీ భువనగిరి పార్లమెంట్ స్థానాన్ని గెలిపించే బాధ్యతలను అధిష్టానం తన భుజాలపై పెట్టిందని, అధిష్టాన అదేశాలను వమ్ము చేయకుండా భువనగిరి ఎంపీగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తిరుగులేని ఆదిక్యం సాధించేందుకు పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేల సంపూర్ణ సహకారంతో ఘన విజయం సాధించి పెట్టామన్నారు. దారిన పోయే దానయ్యకు మంత్రి పదవి అడగడం లేదని, నిరంతరం కన్నతల్లి లాంటి కాంగ్రెస్‌ను కాపాడుకోవడానికి రేయింబవళ్లు శ్రమించిన తనలాంటి వ్యక్తికి క్యాబినెట్‌లో సముచిత స్థానం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కల్పిస్తుందని ఆయన వ్యక్తం చేశారు. లాబియింగ్‌లు, పైరవీలతో తనకు మంత్రి పదవి కేటాయించాల్సిన అవసరం లేదని, నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్న వారికే మంత్రివర్గంలో సముచిత స్థానం కల్పిస్తే క్షేత్ర స్థాయిలో కార్యకర్తలకు మనోధైర్యం ఇచ్చిన వారౌతారని ఆయన అన్నారు. గత కొంత కాలంగా స్తబ్దతగా ఉన్న మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఒక్క సారిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలను కుదిపేసే తరహాలో ఘాటైన వ్యాఖ్యలు చేయడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కినట్లైంది.

## సరైన రోగ నిర్ధారణ కేంద్రాన్ని ఎంచుకోవడం ముఖ్యం

**డిఎంహెచ్ఓ డాక్టర్ రవిరాథోడ్.**

**తొర్రూరు,ఏప్రిల్ 13,ప్రభాతవార్త,**

ఆరోగ్య విషయానికి వస్తే సరైన రోగ నిర్ధారణ కేంద్రాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యమని డిఎంహెచ్ఓ డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని ఎల్వైఆర్ గార్డెన్ రోడ్డులో ఎస్ఎస్ క్లినికల్ డయాగ్నోస్టిక్ సెంటర్‌ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ కిన్నెర స్వాతి, డాక్టర్ కత్తి సంపత్ ఆధ్వర్యంలో అత్యాధునికి పరికరాలతో ల్యాబ్‌ను ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. వివిధ వైద్య పరిస్థితులు అనారోగ్యాలను గుర్తించడానికి ఈ ల్యాబ్‌లు సహాయపడుతాయని ఇవి వైద్యులచే రోగి యొక్క వైద్య చరిత్రను సేకరిస్తారన్నారు. అనంతరం డాక్టర్ కత్తి సంపత్ మాట్లాడుతూ రోజు రోజు అభివృద్ధి చెందుతున్న తొర్రూరు పట్టణ కేంద్రంలో పేద ప్రజలకు అందుబాటు ధరలో ఖచ్చితమైన వైద్య పరిక్షలు నిర్వహించేందుకు ఖర్చుకు వెనకాడకుండా సాంకేతిక పరికరాలతో రోగ నిర్ధారణ పరిక్షలు చేయాలనే లక్ష్యంతో ల్యాబ్‌ను ప్రారంభించామని అన్నారు. అనేక రకాలైన పరిక్షలు అతి తక్కువ ధరలో చేస్తామని తెలిపారు. కావున పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళీధర్, డాక్టర్ కె రాజేందర్ రెడ్డి, డాక్టర్ కె యాదగిరి రెడ్డి, చాంభర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్, మేడారం సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన జగ్గారావు, డాక్టర్ మనోహర్ష తదితరులు పాల్గొన్నారు.



## అకాల వర్షాలతో అన్నదాతలు ఆగం మాగం

**భువనగిరి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షాలతో యాదాద్రి భువనగిరి జిల్లాలో కొన్ని మండలాల్లోని వ్యవసాయ రైతాంగం ఆగం మాగం అయింది. ఇప్పటికే తుర్కపల్లి మండలంలో అకాల వర్షం కురిసి అన్నదాతలకు కడగళ్ల మిగిల్చిన సంఘటన తేరుకోక ముందే ఆదివారం సాయంత్రం తిరిగి కురిసిన అకాల వర్షాలతో జిల్లా పరిధిలోని ఆలేరు, అడ్డగూడూరు మండల్లాలోని అన్నదాతలను కుదిపేసింది .ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని కోత కోసే సమయంలో అకాల వర్షాలు వెంటాడడంతో అన్నదాతలు కన్నీరు మున్నీరురుగా విలపిస్తున్నారు. కంటికి రెప్పలా కాపాడుకొని కళ్ళంలోకి చేర్చిన ధాన్యపురాశులు అకాల వర్షాలతో తడిసి ముద్దవ్వడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. అడ్డగూడూరు, ఆలేరు మండలాల్లోని వ్యవసాయ రైతాంగాన్ని అకాల వర్షాలు కుదిపేయడంతో రేపు మాపో చేతికి రావాల్సిన పండ్లతోటలు నేలరాలిపోయాయి. భూగర్భ జలాలు పాతాళానికి అడుగంటిపోయి కంటికి రెప్పలా కాపాడుకున్న వరి పంట పొలాలు కోత దశలో అకాల వర్షాలతో నేలరాలిపోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలని పలువురు అన్నదాతలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## అకస్మిక సెలవుపై వెళ్ళిన డీసీవో

**(మొదటి పేజీ తరువాయి..)**

సీజన్‌కు లక్షలాది రూపాయల కమీషన్ వచ్చి జమ అవుతుంది. ఇదిలా ఉండగా ... సంఘం సభ్యుల ప్రయోజనాలకు అనుగుణంగా మౌళిక సదుపాయాల కల్పన చేపట్టాలంటూ డీసీసీబీ చైర్మన్ ఎప్పటికప్పుడు స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేస్తున్నా కొంతమంది సింగిల్‌విండోల నిర్వహకులు యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజాధనాన్ని నీళ్ళలా కరగదీస్తున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లాలో పలు సహకార సంఘాల్లో ఆడిట్ విభాగం అధికారుల నిర్వహణలో చోటుచేసుకున్న అక్రమాల పరంపరపై ఇటీవల వార్త దినపత్రికలో వరుస కథనాలను ప్రచురించింది. పత్రిక కథనాలతో సహకార విభాగం పనితీరు పట్ల పాఠకులు, రాజకీయ పక్షాల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. సహకార వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అధికారులే కంచె చేను మేసిందన్న చందనంగా లోపబూయిష్టంగా ఆడిట్ పనితీరుపై ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. నిబంధనలను గాలికి వదిలేసి లక్షల రూపాయలను సహకార సంఘాలు దుర్వినియోగం చేస్తున్నా ఉదాశీనంగా వ్యవహరించిన అధికారులపై కొరడా ఝులిపించేం దుకు ఆ శాఖ ఉన్నతాధికారి సమగ్ర విచారణకు లిఖితపూర్వకంగా ఆదేశించారు. జాయింట్ విచారణలో నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డ అక్రమార్కుల వ్యవహారాలపై నిగ్గు తేల్చాల్సిందేనని ఉత్తర్వులు జారీ చేసినా జిల్లా సహకార అధికారి ఉత్తర్వులు జారీ చేసి 24 గంటలు గడు వక ముందే దీర్ఘకాలిక సెలవుపై వెళ్ళడంతో జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ధాన్యం కొనుగోలు నిర్వహణ పేరిట, పెట్రోల్‌బంకుల ఏర్పాట్ల పేరుతో నిబంధనలను తుంగలో తొక్కుతూ సహకార సంఘాల్లోని చట్టాలను ఆసరాగా చేసుకుని కొన్ని సహకార సంఘాల నిర్వహకులు అడ్డగోలుగా అందిన కాడికి నిలువునా దోచుకుతింటున్నారని ఆరోపిస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులకే ఫిర్యాదులు వెళ్ళిన సంఘటన సైతం లేకపోలేదు. ఇప్పటికే వలిగొండ సహకార సంఘంలో నిధుల దుర్వినియోగం జరిగిందని, వచ్చిన ఫిర్యాదుల మేరకు సెక్షన్ 51 కింద ప్రత్యేక విచారణ కొనసాగుతున్న విషయం పాఠకులకు విధితమే. ఎరువుల కొనుగోళ్ళు వివిధ అభివృద్ధి పనుల పేరిట కొన్ని సహకార సంఘాలు సక్రమంగా నిబందనలకు అనుగుణంగా రైతుల శ్రేయస్సు కోసం ముందుకు పోతుంటే మరికొన్ని సహకార సంఘాల నిర్వహకులు మాత్రం దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలనే చందనంగా ప్రభుత్వం ప్రతి సీజన్‌లో ధాన్యం కొనుగోలు పేరిట విడుదల చేస్తున్న కమీషన్ నిధులను కరగదీసేందుకే కన్నేశారన్న ఆరోపణలు లేకపోలేదు. వీటిపై సమగ్ర విచారణ జరిపించేందుకు ప్రత్యేక బృందం అధికారులను నియమించిన తరుణంలో అక్రమాలకు పాల్పడ్డ అక్రమార్కుల చిట్టా వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉండడంతో విచారణను అడ్డుకోవడానికి డీసీవోపై ఒత్తిడి తీసుకువచ్చినందునే ఆయన దీర్ఘకాలిక సెలవుపై వెళ్ళినట్లు ప్రచారం జోరుగా సాగుతుంది. ఇదిలా ఉండగా ... యాదాద్రి భువనగిరి జిల్లాలో కొన్ని సహకార సంఘాల్లో తప్పుడు లెక్కలు, కనికట్టు రికార్డులు సృష్టించి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డ అక్రమార్కులపై నిష్పక్షపాతంగా చర్యలు తీసుకోవాల్సిందేనంటూ డీసీసీబీ చైర్మన్ స్పష్టమైన ఆదేశాలను జారీ చేస్తున్న చట్టంలోని లొసుగులను సొమ్ము చేసుకునే తరహాలో కొంతమంది ఆడిట్ అధికారులు సహకార సంఘాల నిర్వహకులకు కొమ్ము కాసినందునే లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం జరిగిన సంఘటన వెలుగులోకి రాకుండా విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. జిల్లా చైర్మన్ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో లక్షల్లో నిధుల గోల్‌మాల్ జరుగుతున్న వ్యవహారాలపై నిగ్గు తేల్చేందుకు జిల్లా కలెక్టర్ ఏ మేరకు చొరవ చూపుతారో వేచి చూడాల్సిందే.

### తల్లి కూతురి మృతి కేసు మిస్టరీలో
# కీలక ఆధారం సేకరించిన పోలీసులు

### మృతురాలు రాజేశ్వరి రాసిన సూసైడ్ చీటి స్వాధీనం అన్నికోణాలలో విచారణ చేస్తున్నాం : సిఐ మోతి రామ్

*మిర్యాలగూడ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో శనివారం వెలుగు చూసిన అనుమానాస్పద మృతి కేసులో కీలక ఆధారం లభించినట్లు విశ్వసనీయ సమాచారం. మృతురాలు గుర్రం రాజేశ్వరి రాసినదిగా సూసైడ్ చీటి గదిలో లభించినట్లు తెలిసింది. హౌసింగ్ బోర్డ్ కాలనీలో అద్దె ఇంటిలో నివాసముం డే గుర్రం సీతారాం రెడ్డి భార్య రాజేశ్వరి(రాజీ) శనివారం ఉరి వేసుకుని మృతి చెందగా, చిన్న కుమార్తె వేదశ్రీ పక్క గదిలో గొంతు కోసివేయబడి మృతి చెంది వున్న సంఘటన పట్టణంలో తీవ్ర కలకలం రేగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పల్నాడు జిల్లా మాచర్ల మండలం గన్నవరానికి చెందిన ఆగ్రో కెమికల్ ప్రొడక్ట్ లో జిల్లా సేల్స్ మేనేజర్ గా పనిచేసే సీతారాం రెడ్డి మేనకోడలు అయిన రాజేశ్వరిని వివాహం చేసుకోగా వారికి ఇద్దరు అమ్మాయిలు మధుశ్రీ, వేదసాయిశ్రీ లు. బిజినెస్ పనిమీద భర్త ఊరికి వెళ్ళిన సమయంలో ఈ సంఘటన చోటు చేసుకోగా ఈ సంఘటనపై ఆదివారం మృతురాలి సోదరుడు దొండేటి బ్రహ్మారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న వన్ టౌన్ పోలీసులు డీఎస్పీ ఆదేశాలతో ఆదివారం మరోసారి క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసులకు మృతురాలు ఆత్మహత్య చేసుకున్న గదిలో రాజేశ్వరి రాసినట్లుగా ఉన్న చీటీ రాసి ఉందని అందులో మామయ్యా బై... వేరే పెళ్ళి చేసుకో.... అమ్మను, తాతయ్య ను జాగ్రత్త గా చూసుకో...అని ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ విషయంపై వన్ టౌన్ సిఐ మోతిరామ్ ను వివరణ కోరగా చీటీ దొరికిన మాట వాస్తవమేనని, దానితోపాటు అన్ని కోణాలలో ముమ్మరంగా విచారణ జరుగుతున్నట్లు తెలిపారు. కాగా తాను ఆత్మహత్య చేసు కునేందుకు సిద్దమైన రాజేశ్వరి చిన్న కూతురును వేదసాయి శ్రీ గొంతు కోసి హతమార్చి, ఆపై ఆత్మ హత్యకు పాల్పడిందా...? మరి చిన్న కూతురు దారుణ స్థితిలో మృతి చెంది ఉండటం కారణం ఇంకా మిస్టరీ నే. పెద్ద కూతురు ను వదిలేసి చిన్న కూతురుని హతమార్చడంలోని ఆంతర్య మేమిటి...? అనేది అంతుచిక్కని విషయం. ఈ సంఘటనతో దిగ్భ్రాంతికి గురైన పెద్ద కుమార్తె పొంతనలేని సమాధానాలు చెప్తుండటం అనేక అనుమానాలకు తావిస్తోందని పోలీసులు వెల్లడిస్తున్నారు. ఈ నేపథ్యంలో విచారణలో పూర్తి విషయాలు కొద్ది రోజుల్లో వెలుగులోకి రానున్నట్లు పోలీసులు వెల్లడిస్తున్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు.. ఆరుగురు వ్యక్తులు అరెస్టు

*చౌటుప్పల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త*



చౌటుప్పల్ పట్టణంలోని రాంనగర్లో బ్లూ కోర్ట్ విధులు నిర్వహించేందుకు అటుగా వెళ్తున్న ఎస్ఐ యాదవరెడ్డి, కానిస్టేబుల్ శ్రీనులకు బహిరంగ ప్రదేశంలో నమ్మదగిన వ్యక్తుల సమాచారం మేరకు పేకాట పాడుతున్న స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వగా కాలనీలోని చెట్ల పొదల్లో ఉన్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. దుండగుల కురుమయ్య, నేలపాటి ధనియాలు, మామిడి శెట్టి ప్రసాద్, అన్నిరు ఆదినారాయణ, కుసుకూరి నాగరాజులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 106పేక ముక్కలు, రూ.5800ల నగదును స్వాదీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

## కరాటే అకాడమీనీ ప్రారంభించిన నోముల భగత్ కుమార్


*హాలియా, ప్రభాత వార్త, ఏప్రిల్ 13:*



హాలియా మున్సిపాలిటీకి చెందిన కందుల రమేష్ నూతనంగా ఏర్పాటు చేసిన విక్టరీ చోటో ఖాన్ కరాటే అకాడమీనీ నాగార్జునసాగర్ మాజీ శాసన సభ్యులు నోముల భగత్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అకాడమీ నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే భగత్ కు స్వాగతం పలికి అనంతరం శాలువాలతో సన్మానించారు. కార్యక్రమం లో పట్టణం అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఊర్లగొండ వెంకటేశ్వర్లు, మార్కెట్ మాజీ డైరెక్టర్ సురభి రాంబాబు, పాక్స్ మాజీ డైరెక్టర్ బొమ్మిశెట్టి ఆంజనేయులు, పట్టణం యూత్ అధ్యక్షులు పగడోజు సైదా చారి,రెడ్డి పల్లి జానకి రాములు,సీతారాల మహేష్, పిల్లి నాగరాజు, బాష, మేకల శంకర్, బొమ్ము శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య కేర్ లో ఉచిత మెగా వైద్య శిబిరం

*హాలియా: ప్రభాతవార్త ఏప్రిల్ 13*



హాలియా పట్టణంలోని ఆదిత్య కేర్ హాస్పిటల్లో డాక్టర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మంగళవారం మెదడు వెన్నుముక నరాలకు సంబం ధించిన ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిత్య కేర్, నల్గొండ నిమ్స్ హాస్పిటల్, వైద్య బృందం రోగులను ఉచితంగా పరీక్షలు చేశారు. సుమారు 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు నులక రవీందర్ రెడ్డి, పాల్వాయి వెంకటరెడ్డి, పాశం రాజేష్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, యువ చందన్, రంగారావు, దిలీప్ కుమార్, విజయేందర్, సిబ్బంది చెన్ను వీరారెడ్డి, రిక్కల ధనుంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

*పెద్దవూర ఏప్రిల్ 13 ప్రభాతవార్త*



సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు కోరమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పబ్బు యాదగిరి గౌడ్ అన్నారు. ఆదివారం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో కోట లక్ష్మయ్య, పద్మా రెడ్డి, జానీ మియా, హైమద్ అలీ, కిలారి మురళి యాదవ్, కోట అంజి, షరీఫ్, జమీల్, మాధవరావు, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా :వృద్ధురాలు మృతి

*గుండాల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :*



డ్రైవర్ నిరక్ష్యంతో ఓ వృద్ధురాలు నిండి ప్రాణం కోల్పోయిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం పెద్ద పడిశాల గ్రామంలో చోటు చేసుకుంది .గ్రామస్తులు ,,స్థానిక ఎస్ఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం... పెద్ద పడిశాల గ్రామానికి చెందినగైగులరామక్క ఒక ఫంక్షన్నిమిత్తం దేవరప్పులకు వెళుతుండగా, రవాణా సౌకర్యం లేక పోవడంతో అదేగ్రామానికి చెందిన ఉప్పల మల్లేష్ తన సొంత ట్రాక్టర్ తోఅదే దారిలో వెళ్తుండగా వృద్ధురాలు లిఫ్ట్ అడిగి ట్రాక్టర్ఎక్కి కూర్చుంది. కొంత దూరం ప్రయాణం తర్వాతడ్రైవర్ నిరక్ష ్యంతో ట్రాక్టర్ ను అతి వేగంగా నడపడంతోరోడ్డుకు ఒకవైపు దూసుకెళ్లి ట్రాక్టర్ బోల్తా పడింది. ట్రాక్టర్లలో కూర్చున్న వృద్ధురాలు కిందపడి అక్కడి కక్కడే మృతిచెందింది. డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.రామక్క మృతదేహాన్ని జనగామ ఏరియా హాస్పిటల్ కి తరలించినట్లు తెలిపారు. మృతుని కుమారుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### రోడ్డు ప్రమాదంలో స్కూటరిస్టు మృతి

*చౌటుప్పల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త*





చౌటుప్పల్ మండలం ఆరెగూడెం స్టేజి వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కుటరిస్టు దుర్మరణం చెందాడు. పోలీసులు తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కుంట్లగూడెంకు చెందిన వెల్గ నర్సిరెడ్డి(52) తన మోటార్ సైకిల్‌పై ఆరెగూడెం మీదుగా నారాయణపురం మండలం మల్లారెడ్డిగూడెంలోని తన కుమార్తె ఇంటికి వెళ్తున్నాడు. ఆరెగూడెం స్టేజి వద్ద జాతీయ రహదారిని దాటుతున్న క్రమంలో విజయవాడ వైపు వెళ్తున్న ట్యాంకర్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురైన నర్సిరెడ్డి అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ మేరకు మృతురాలి భార్య వెల్గ లక్ష్మీ ఫిర్యాదు మేరకు చౌటుప్పల్ ఎస్‌హెచ్‌ఓ మన్మదకుమార్ కేసు నమొదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

### ఉరేసుకుని గృహిణి ఆత్మహత్య

*చౌటుప్పల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త*





చౌటుప్పల్ పట్టణంలోని పద్మశాలి కాలనీలో నివాసం ఉంటున్న జెల్లా సంతోష్‌కుమార్ భార్య జెల్లా గాయత్రి అలియాస్ లావణ్య(19) ఆదివారం సాయంత్రం ఇంట్లో చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారని పోలీసులు తెలిపారు. అనాజిపూర్‌కు చెందిన మృతురాలి వివాహం 2025 మార్చి 16వ తేదీన జరిగిందన్నారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## వేసవిలో అధిక లోడ్‌ను నియంత్రించేందుకు ప్రభుత్వం కృషి

### -రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీధర్‌బాబు



కాటారం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

వేసవిలో అధిక లోడ్‌ను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజకవర్గ పరిధిలోని కాటారం మండలం మంత్రి శ్రీధర్‌బాబు స్వగ్రామమైె ధన్వాడ సబ్‌స్టేషన్‌లో అదనపు 5ఎంవిఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సుమారు కోటి రూపాయలతో అంచన వేసి పనులు పూర్తి కాగా మంత్రి శ్రీధర్‌బాబు ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్‌ఈ మల్చూర్‌లతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో భూపాలపల్లి డిఈ పాపిరెడ్డి, ప్రొటెక్షన్ ఏడిఈ ప్రశాంత్, కాటారం ఏడిఈ నాగరాజు, కాటారం ఏఈ ఉపేందర్, లైన్ ఇన్స్‌పెక్టర్ కిరణ్ కాంత్, ధన్వాడ మాజీ సర్పంచ్‌లు కారెంగల తిరుపతి గౌడ్, జంగిలి నరేష్, విద్యుత్ సిబ్బంది, వినియోగదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సిద్దార్థలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



చెన్నారావుపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

చెన్నారావుపేటలోని సిద్దార్థ గురుకులంలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 2003-2004 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలుసుకున్నారు. ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకొని పాఠశాలలో చదివిన నాటి రోజులను గుర్తు చేసుకోని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే నాటి గురువులను వేదికపై పిలిచి ఘనంగా సన్మానించి, వారితో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గురుకుల కరస్పాడెంట్ కంది గోపాల్ రెడ్డితో పాటు నాటి నేటి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పాటల పోటీల్లో మహానంది అవార్డు పొందిన రిపోర్టర్

నర్సంపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



సంగీత పాటల పోటీలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ప్రతిభ చాటిన నర్సంపేట ఏఎన్ఎన్ ఛానల్ రిపోర్టర్ శోభన్‌బాబు మహానంది అవార్డు పొందారు. గత పది సంవత్సరాల నుంచి పాటల పోటీలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ శోభన్‌బాబు తన ప్రతిభను చాటుకున్నారు. ఇటీవల ఏఎన్ఎస్ 24టీవీ ఛానల్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో ప్రతిభ క న బ ర్చి న ం ద ు న విశాఖపట్టణంలో అవార్డు అందుకున్నారు. సినీ రచయిత దర్శకులు ఛానల్ సీఈఓ టీవీ అశోక్ కుమార్, వేనేజింగ్ డైరెక్టర్ అనుమండ్ల నాగరాజు, ప్రముఖ కవయిత్రి, రచయిత్రి చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నట్లు శోభన్‌బాబు తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రపరిచిన బిజెపి నాయకులు

మునగాల ఏప్రిల్ 13 ప్రభాతవార్త




ఏప్రిల్ 14న సోమవారం నిర్వహించనున్న అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహాన్ని స్థానిక భారతీయ జనతా పార్టీ నాయకులు శుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఎందరికో ఆదర్శనీయమన్నారు .నీతి నిజాయితీకి మారుపేరు అని చెప్పిన మాట నిలబెట్టుకోవడంలో ముందుండే వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ పుట్టినరోజును భారత ప్రజలందరూ సమానత్వ దినోత్సవం గా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల అధ్యక్షుడు శ్రీ భద్రంరాజు కృష్ణ ప్రసాద్, బిజెపి సీనియర్ నాయకులు యాద రమేష్ ,బిజెపి సూర్యాపేట జిల్లా ఆర్టిఐ సెల్ కన్వీనర్ కొండ్లే రవికుమార్, మైలారిశెట్టి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం



మునగాల ఏప్రిల్ 13 ప్రభాతవార్త

మునగాల మండల వ్యాప్తంగా ఆదివారం సాయంత్రం భారీ ఈదురుగాలులు, ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. పెద్ద ఎత్తున కురుస్తున్న వర్షంతో పాటు , ఈదురు గాలులకు కూలినచెట్లు, లేచిపోయిన రేకులు ప్లెక్సీ బోర్డులు, కల్లాల వద్ద తడిసిపోయిన ధాన్యం వర్షపు నీటిలో కొట్టుకపోయిన పరిస్థితి నెలకొంది, మండల కేంద్రంలో ఈదురుగాలులకు స్థానిక కెనరా బ్యాంకు వద్ద పార్కింగ్ కోసం వేసిన రేకుల



షెడ్డు లేచిపోయి పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పై పడింది. మండల పరిధిలోని పల్లి గ్రామాల్లో గాలి బీభత్సా నికి వీధుల్లో ఇండ్ల ముందు రేకుల షెడ్లు స్తంభాలు చెట్ల కొమ్మలు విరిగిపడగా ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు, గాలి దుమారానికి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో జనం చీకట్లో గడిపారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఐకెపికి దాన్యం అమ్మేందుకు ఆరబోసిన రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో ప్రజలు రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

## బి.ఆర్.ఎస్ లో చేరిన మాజీ ఎంపీటీసీ



గరిడేపల్లి,ఏప్రిల్ 13, ప్రభాతవార్త:

మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ2 మేళ్లచెరువు వెంకటరమణ ఆదివారం కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి, గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరినట్లు ఆయన విలేకరుల సమావేశంలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విధానాల నచ్చక మాతృ సంస్థ అయిన బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో హుజూర్నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు మా శెట్టి శ్రీహరి, అధికార ప్రతినిధి రామ్ సైదులు, రామచంద్రరావు, మాజీ సర్పంచ్ బొలిశెట్టి సుధీర్, నియోజకవర్గ యూత్ నాయకులు అనంత కరుణాకర్ గౌడ్, అనంత్ తరుణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.




## గడువు పొడిగించాలి

నడిగూడెం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:

రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు చేసుకునేందుకు గడువును ఈనెల 30 వరకు పొడిగించాలని బీసీ సంఘం నాయకులు కోరుతున్నారు. తాసిల్దార్ కార్యాలయాల్లో కుల, ఆదాయ తదితర ధ్రువీకరణ పత్రాలు పొందడం ఆలస్యం అవుతున్నందున గడువును పొడిగించాలని కోరుతున్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఆన్లైన్లో దరఖాస్తులు చేస్తున్న నేపథ్యంలో సాంకేతిక కారణాలతో సర్వర్ సక్రమంగా పనిచేయక ఇబ్బందులు ఏర్పడుతున్నందున గడువును పొడిగించాలని యువతి యువకులు కోరుతున్నారు. ఈనెల 14 తుది గడువు అని ప్రభుత్వం ప్రకటించింది. ఈనెల 13, 14 రెండు రోజులు ప్రభుత్వము సెలవు దినాలు ప్రకటించినందున దరఖాస్తులు చేసుకోవడానికి వీలుపడలేదన్నారు. ఇబ్బందులను గుర్తించి గడువును ఈ నెలాఖరు వరకు పొడిగించాలని కోరుతున్నారు.

## బీసీ రిజర్వేషన్లకు అనుమతి ఇవ్వాలి

నడిగూడెం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:

రాష్ట్రంలో విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42!! రిజర్వేషన్లు అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. కేంద్ర ప్రభుత్వము అనుమతి ఇచ్చే విషయంలో నిరక్ష ్యం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లకు సంబంధించి బిల్లును శాసనసభలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించినప్పటికీ నేటికీ కేంద్ర ప్రభుత్వం నోరు మెదపడం లేదన్నారు. అన్ని పార్టీల్లోని బీసీలు ఐక్యంగా ఉద్యమించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. జూన్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున ఈలోపే కేంద్రం అనుమతి ఇచ్చేలా పోరాడాలన్నారు. రిజర్వేషన్ లు అమలు జరుగుతే స్థానిక సంస్థల్లో బీసీలు ప్రధాన పదవులకు పోటీ చేసే అవకాశం కలుగుతుంది అన్నారు. రాష్ట్రంలో ఉన్న కేంద్ర మంత్రులు రిజర్వేషన్లకు అనుమతి ఇచ్చేందుకు సహకరించాలని కోరారు.

## వికలాంగులకు రిజర్వేషన్లు కల్పించాలి

నడిగూడెం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని మండలంలోని వికలాంగుల సంఘం సభ్యులు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వము వికలాంగుల సమస్యలు పరిష్కరిస్తామని అమలు చేయకుండా జాప్యం చేస్తుందన్నారు. రాజకీయ రిజర్వేషన్లు కల్పించకపోతే ఉద్యమిస్తామన్నారు. నెలకు వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ ఇస్తామని నేటికి అమలు చేయలేదన్నారు. నేటికీ వికలాంగులు సమస్యలు పరిష్కారం కాక పోరాటాలు చేస్తున్నారన్నారు. రాజకీయ రిజర్వేషన్ల విషయంలో పాలకులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వికలాంగులు కూడా రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. నేటికీ వివిధ రంగాలలో రాణిస్తున్నందున ప్రోత్సహించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సాధ్యమైనంత తొందరలో జరిగే అవకాశం ఉన్నందున రాజకీయ రిజర్వేషన్లు కల్పించి వికలాంగుల రాజకీయ ఎదుగుదలకు తోడ్పడాలని కోరుతున్నారు.

## అకాల వర్షం, ఈదురు గాలులు

నడిగూడెం , ఏప్రిల్ 13, ప్రభాతవార్త:

మండలంలో ఆదివారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం కురిసింది. ఈదురు గాలులతో చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. రహదారులపై చెట్ల కొమ్మలు విరిగిపడడంతో ఇబ్బంది కలిగింది. పలువురు ఇళ్లపై రేకులు లేచిపడ్డాయి. రహదారులన్నీ ఈదురు గాలులకు చెత్తాచెదారంతో నిండిపోయాయి. రాకపోకలకు ఇబ్బంది కలిగింది. ఒక్కసారిగా ఈదురు గాలులు రావడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. కల్లాల వద్ద ఉన్న ధాన్యం అకాల వర్షానికి తడిసిపోయింది. పలు రైతులు రహదారులపై దాన్యం రాశులు ఉంచారు. వర్షం రావడంతో తడవకుండా ఉండేందుకు పట్టాలు కప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కూడా తడవకుండా నిర్వాహకులు పట్టాలు కప్పి జాగ్రత్తలు తీసుకున్నారు. పలువురు రైతులు వరిపైర్లు కోశారు. అకాల వర్షం రావడంతో పైర్లు కూడా తడిచాయి. దీంతో ధాన్యం రంగు మారుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ పాదయాత్ర

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 13 ప్రభాతవార్త:*

రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏఐసీసీ పిలుపు మేరకు ఆదివారం మండలంలోని సర్వపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు గౌడ్ సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏశబోయిన రవి ఆధ్వర్యంలో పాదయాత్ర కార్యక్రమని నిర్వహించారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అని, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని, అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత




ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ ముక్కాంల వెంకన్న , తాజా మాజీ వార్డ్ మెంబర్లు మల్లెల సిద్ధులు, ఏశ బోయినా స్వామి, మాజీ ఉప సర్పంచ్ మర్రిపల్లి దశరథ, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు దంతూరి విజయ్, మల్లెల ఎల్లయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో గావ్ చలో బస్తీ చలో

*ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 13 ప్రభాతవార్త:*



రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గావ్ బస్తీ చలో అభియాన్ బీజేపీ మండలంలోని కూరెళ్ళ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఒక్కరోజు ముందుగా అంబేద్కర్ విగ్రహాన్ని పాలతో శుద్ధి చేశారు.ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరెళ్ళ రమేష్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు సుధా గాని శ్రీహరి గౌడ్, ఎస్సీ మోర్చా కార్యదర్శి గజ్జెల్లి మధు, బిజెపి నాయకులు కందుల సంతోష్, విజయ్, కప్పల రాజు, కే నవీన్, వేల్పు శ్రీశైలం, మారబోయిన కృష్ణ, పిట్టల భిక్షం, ఏసబోయిన సత్తయ్య, బోయిని నాగరాజు, ఎలిమినేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభను జయప్రదం చేయండి

*ఆత్మకూర్ (ఎం)ఏప్రిల్ 13 ప్రభాతవార్త:*



భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కూరెళ్ల మచ్చగిరి కోరారు. ఆదివారం మండల కేంద్రంలో మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటకొండూర్ మండల కేంద్రంలోని మహాలక్ష్మి ్మ ఫంక్షన్ హాల్లో ఈనెల 15న జరిగే మహాసభకు భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, కుసుమాని హరిచంద్ర, మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జక్క దయాకర్ రెడ్డి, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు కాలె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లికార్జున స్వామి కళ్యాణం

### కళ్యాణం లో పాల్గొన్న ప్రభుత్వ విప్

*బొమ్మలరామారం ఏప్రిల్ 13 ప్రభాతవార్త*



:ఘనంగా మల్లికార్జున స్వామి గొల్ల కేతమ్మ మరియు జమదాగ్ని మునిరాజ్ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం ఆదివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 10 గంటలకు కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగ నిర్వహించారు అనంతరం దిష్టికుంబ బలి చాట గొలుసు తెంపుట పెద్దపట్నం అగ్ని గుండాలు వీర బోనం తో పాటు మల్లికార్జున స్వామికి బోనాలు రేణుక ఎల్లమ్మ బోనాలు కార్యక్రమాలను యాదవ సంఘము ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కళ్యాణ మహోత్సవానికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఘన సన్మానం చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు బైరబోయిన రాజు యాదవ్. భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అద్దమడుగు రాజేష్ పైలెట్. పిఏసిఎస్ చైర్మన్ గుదే బాల నరసింహ.బైరబోయిన మల్లేష్ యాదవ్ మలబోయిన రఘు యాదవ బైరబోయిన చంద్రయ్య యాదవ్. దాసరి సాయి యాదవ్. ముక్కర్ల గణేష్ యాదవ్. గూదే బీరు మల్లయ్య.ఏషాబోయిన ఐలయ్య యాదవ్. యాదవ కుటుంబ సభ్యులు. గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## అడ్డగూడూరు రాళ్లవాన

*అడ్డగూడూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:*



మండలంలో పలు గ్రామాల్లో ఆదివారం సాయంత్రం రాళ్లవాన కురిసింది. పగలంతా విపరీతంగా ఎండ కొట్టగా సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. చౌళ్ళరామారం, చిర్రగూడూరు గ్రామాలతోపాటు పలు గ్రామాల్లో భారీగా రాళ్ల వర్షం కురిసింది. రాళ్లవాన కురవడంతో రైతులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వరి, మొక్కజొన్న పంటలు కోత దశలో, కొనుగోలు కేంద్రాల్లో పోసిన రైతులను తీవ్రంగా కలిచివేసింది.అకాల వర్షాలతో తమకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

భువనగిరి వార్త



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

*రామన్నపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త*



ధాన్యంకొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వలిగొండ, రామన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి లు సూచించారు. ఆదివారం మండలంలోని ఇంద్రపాలనగరం ,నిదానపల్లి, బోగారం, కొమ్మాయిగూడెం, గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం అందించే మద్దతు ధరలు రైతులు పొందాలని, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ పెద్దగోని వెంకటేష్, పూస బాల నరసింహ, వనం చంద్రశేఖర్, అంజిరెడ్డి, ఎండి జమీరుద్దీన్, ఐలయ్య, కొండా శేఖర్, హరి ప్రసాద్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## వృద్ధులకు ఉపయోగపడే విధంగా భవన నిర్మాణం

### పీవీ శ్యామ్ సుందర్ రావు

*బీబీనగర్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన వయోవృద్ధుల భవనాన్ని ఆదివారం బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు పివి శ్యాంసుందర్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ రావు మాట్లాడుతూ ఇలాంటి భవనం వయోవృద్ధులకు చాలా ఉపయోగపడుతుందని అన్నారు. స్థానిక వయోవృద్ధులతో పాటు, ఎయిమ్స్ కు వచ్చే వారితో పాటు వారికి తోడుగా వచ్చే వారికి అందుబాటులో ఉండే విధంగా భవనం నిర్మించిన సంఘం అధ్యక్షులు కాసుల సత్యనారాయణ గౌడ్ ను అభినందించారు. అనంతరం కమిటీ సభ్యులు శ్యాంసుందర్ రావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో బండారు ఆగమయ్య గౌడ్, ఎర్రం మనోహర్, మంగ అశోక్, ధర్మయ్య, సోమ నరసయ్య, పొట్ట నవీన్, వెంపటి సుదర్శన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*

భారత రాజ్యాంగ నిర్మాతడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు నేడు సూర్యాపేట ఖమ్మం క్రాస్ రోడ్ సెంటర్ వద్ద అధికారికంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ జయంతి ఉత్సవాలకు అందరూ జిల్లా అధికారులు ఎస్సీ, ఎస్టీ ,బీసీ సంఘ నాయకులు జిల్లాలోని ఇతర సంఘ నాయకులు వివిధ ప్రజా సంఘ ప్రతినిధులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో కోరారు.

# చండూరు మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం

... చైర్మన్‌గా దోటి నారాయణ,
..వైస్ చైర్మన్‌గా పోలు వెంకట్‌రెడ్డి





**చండూరు,13ఏప్రిల్,ప్రభాతవార్త:** చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం ఆదివారం జరిగింది.చైర్మన్‌గా దోటి నారాయణ, వైస్ చైర్మన్‌గా పోలు వెంకట్‌రెడ్డిలు ప్రమాణస్వీకారం చేశారు. కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ నూతన మార్కెట్ కమిటీ పాలక వర్గానికి అభినందనలు తెలిపారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు పాలకవర్గంలో ఉండటం సంతోషకరమన్నారు.ఈ ప్రాంత సమస్యల పరిష్కారానికి కలిసి కట్టుగా కృషి చేస్తామని తెలిపారు. నమ్ముకున్న ప్రజలకు అన్యాయం జరుగకుండా చూస్తామన్నారు.ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికోసమే తాను ఎమ్మెల్యేగా పోటీ చేశానని,మంత్రి పదవి ఉంటే ఈ ప్రాంతం మరింత అభివృద్ధికి అవకాశం ఉంటుందని అన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరబోతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్య క్రమంలో పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్,మండలాధ్యక్షుడు కొరిమి ఓంకారం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్‌లు కోడి గిరిబాబు,ఐతరాజు మల్లేష్,సంకోజు బ్రహ్మం, బొమ్మరబోయిన సైదులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు వార్త



## రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

*చండూరు,13ఏప్రిల్,ప్రభాతవార్త:*



ప్రజల్లోంచి పుట్టిన నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు అన్నారు.ఆదివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ టానికి, పార్ల మెంట్ ఎన్నికల్లో భువనగిరిలో కాంగ్రెస్ జెండా ఎగరడానికి ఇన్చార్జ్‌గా ఉంటూ ఎంతో బాధ్యతగా ప్రజల్లోకి వెల్లి పార్టీ గెలుపుకు కృషి చేశారన్నారు.నిరంతరం ప్రజలకోసం పార్టీకోసం తపన పడే రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని అధిష్టానాన్ని కోరారు.జానారెడ్డి ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నారన్నారు.దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా దాచేపల్లి నరసింహ

*నాంపల్లి,13ఏప్రిల్,ప్రభాతవార్త:*

నాంపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా దాచేపల్లి నరసింహ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం మండల కేంద్రంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణశెట్టిశ్రీనివాస్,ఎన్నికల అధికారి నల్లగొండ శ్రీనివాస్, పర్యవేక్షకులు కిరణ్ ,సోమ చంద్రశేఖర్‌ల సమక్షంలో జరిగిన ఈ ఎన్నికల్లో దాచేపల్లి నరసింహ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు దాచేపల్లి నరసింహ మాట్లాడుతూ సంఘం పటిష్టతకోసం పాటుపడతానని, పేద ఆర్యవైశ్యులకు ప్రభుత్వం తరుపున అందే అన్ని పథకాలను వర్తింపజేస్తా మన్నారు.ఈ సందర్భంగా ఆయనను జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు గౌరు కేశవులు,గౌరు కిరణ్ కుమార్,ఎల్లా వెంకటేశ్వర్లు,సోమ శ్రవణ్‌కుమార్, బండారు లక్ష్మయ్య, వీరమల్ల నరసింహ,వీరమల్ల యాదయ్య, ఆలంపల్లి మురళి, గౌరు లలితయ్య,మంచుకొండ సత్తయ్య,మంచుకొండ శ్రీనివాసులు, వీరమల్ల శ్రీనివాస్, కామిశెట్టి నర్సింహ,తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*గట్టుప్పల్,13ఏప్రిల్,ప్రభాతవార్త:*



సోమవారం గట్టుప్పల్ మండలం, వెల్మకన్నె గ్రామపంచాయతీ వద్ద హైద్రా బాద్ సాయి సంజీవని హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిభిరంను గ్రామ ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అంజయ్య అన్నారు.ఈ ఉచిత వైద్య శిభిరంలో కీళ్ల నొప్పులు, షుగర్, బిపి, ఈసిజి ,తదితర అరోగ్య సమస్యలు ఉన్నవారికి హైద్రాబాద్ సాయి సంజీవని హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచితంగా పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులు అందించడం జరుగుతుందని అన్నారు.ఈ క్యాంపులో గ్రామస్తులు పాల్గొని తమ ఆరోగ్య సమస్యలపై ఉచితంగా పరీక్షలు చేయించుకోని,క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# రాజ్యాధికార సాధననే బీసీలకు అంతిమ లక్ష్యం కావాలి

దాసు సురేశ్

**ఫార్ములా 21 తో జిల్లా, పట్టణ ,మండల కమిటీల నిర్మాణం
అన్ని స్థాయిలలో బీసీల నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా ముందుకు
ములుగు జిల్లా కన్వీనర్ గా వడ్డేపల్లి నగేష్ నియామకం
త్వరలోనే పూర్తి స్థాయి కమిటీల నియామకం,
బీసీల బహిరంగ సభ .. బీసీ రాజ్యాధికార సమితి**



**ములుగు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** కులగణనతో తెలంగాణాలో సామాజిక విప్లవం మొదలయ్యిందని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ పేర్కొన్నారు. బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి ముంజాల రాజేందర్ గౌడ్ నేతృత్వంలో ఆదివారం హరిత కాకతీయ వద్ద నిర్వహించిన ములుగు ముఖ్య నాయకుల సమావేశానికి దాసు సురేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు..రాష్ట్రంలో కొనసాగుతున్న రాజకీయ పరిణామాలను, క్షేత్రస్థాయి స్థితిగతులను ముఖ్య నాయకులు విశ్లేషించారు.. తెలంగాణ వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా ..ఫార్ములా 21..ను అనుసరించి అన్ని కొత్త జిల్లాల్లో, నియోజక వర్గాలలో, మండలాలలో ప్రతీ యూనిట్ లో 21 మంది ముఖ్యులతో స్థానిక కమిటీలను ఏర్పాటు చేయాలని, కార్యవర్గ నిర్మాణం పూర్తయిన వెంటనే క్యాడరుకు రెండు రోజుల శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.. తదనంతరం దాసు సురేశ్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల పర్యటనలను విజయవంతంగా పూర్తిచేసి సంభందిత కమిటీలను ఇప్పటికే పూర్తి చేశామన్నారు. ఈ ప్రక్రియకు కొనసాగ్నిపుగా నూతన జిల్లాల పర్యటనను ఈ రోజు నుండి ములుగు జిల్లా నుండి ప్రారంభిస్తున్నట్లు దాసు సురేష్ తెలిపారు. ఈ క్రమంలో జిల్లా కన్వీనర్ గా వడ్డేపల్లి నగేష్ ను నియమించ టము జరిగింది. తథనంతరం రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో పెద్ద ఎత్తున బీసీ నాయకుల గెలుపు దిశగా తమ భవిష్యత్ కార్యాచరణను కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వైద్య రాజగోపాల్, పెద్ద కాసు కుమారస్వామి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఏరుకొండ హైమావతి,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్ ,ఉత్తర తెలంగాణ ఇన్చార్జి బుర్ర కుమార్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కొడుపు గంటి శ్రీధర్, హన్మకొండ మండల ఇన్చార్జి గోవిందుల జనార్ధన్,వంగ రవి, రామగిరి యాదగిరీ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న బాధితుల సెల్‌ఫోన్స్ అప్పగింత

...ఎస్ఐ రామ్మూర్తి



**కొండమల్లేపల్లి,13ఏప్రిల్,ప్రభాతవార్త:** ఇటీవల కాలంలో కలిమెల కళావతి, రామవత్ బాలు,పెద్దిశెట్టి మహేందర్, బుసుపాక ఫణీందర్, యేకుల రాజేందర్ బోడ సత్తయ్య,కాట్రావత్ అచ్చాలి ,ఇస్లావత్ గణేష్, కట్టెబోయిన శివ,రామావత్ దీప్లా ,వివిద ప్రాంతాలవారు తమ సెల్‌ఫోన్స్ పోయాయని కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా,కేసు నమోదు చేసుకునన ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి ఈసిఐఆర్ పోర్టల్ ద్వారా విచారణ చేపట్టి ట్రేస్ చేసి ,సెల్‌ఫోన్‌లను ఛేధించి ,ఆదివారం ఫిర్యాదుదారులకు అందజేశారు.ఈ సందర్భంగా బాధితులు పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మల్లంపల్లిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*ములుగు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :*

జెడ్పిహెచ్ఎస్ మల్లంపల్లిలో 1997 98 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఈరోజు పాఠశాల ఆవరణలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి పాఠశాల పూర్వ హెడ్మాస్టర్ శ్రీ గోపాల్ రెడ్డి శ్రీమతి ఉషారాణి మేడం శ్రీమతి విజయమ్మ మాజీ డిసిఈబి సెక్రటరీ మేడం ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది. అదేవిధంగా గ్రామ ప్రస్తుత మాజీ సర్పంచ్ శ్రీ మంద కుమార్ స్వామి మాజీ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీ చిట్టి రెడ్డి మల్లారెడ్డి గారు హాజరై నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గురువులను ఘనంగా సన్మానించుకోవడం జరిగింది.



# విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

### ... ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి.

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 13** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, మహనీయుల జయంతి ఉత్సవాల 3వ రోజున “21వ శతాబ్దంలో సామాజిక న్యాయ పునః పరిశీలన“ అంశంపై జరిగిన సింపోసియముకు తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె శ్రీనివాసరెడ్డి , హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయం ఆచార్యులు ఈ వెంకటేశు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ మౌలిక లక్ష్యమైన స్వేచ్ఛ సమానత్వం సోదర భావం సాధనకు మహనీయుల భావాజాలాన్ని పోరాట మార్గంలో పూర్తి పొందాలన్నారు. సమాజంలో అనేక అపసవ్య ధోరనుల లో మౌనం కాక ప్రశ్నలుగా విద్యార్థులు ముందుకు రావాలని కోరారు. ప్రాపంచికరణ వినిమయ తత్వం, పెట్టుబడిదారీ మాయా జాలంలో బ్రతుకులు నానాటికి దిగజారుతున్న క్రమం, సమాంతరంగా సామాజిక సంరక్షణ ప్రోత్సాహకాలైన రిజర్వేషన్లు ఇతరత్రా పథకాలలో కోత మరింత దుర్భలత్వంలోకి నెట్టే అంశాలుగా గుర్తించాలన్నారు. దక్షత బాధ్యతతో జవాబుదారీతనంతో పాలనను అందించే ప్రభుత్వా లను ఎన్నుకోవడంలో విద్యావంతుల పాత్ర కీలకమన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే నిజమైన హక్కుదారులన్న సత్యాన్ని గ్రామ గ్రామాల చేర్చాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అంబేద్కర్ స్ఫూర్తిగా అధ్యయనం పోరాటాలు సమాంతరంగా పరస్పర ప్రేరితాలుగా ఉండాలని కోరారు. అనంతరం కేంద్రీయ విశ్వవిద్యాలయ ఆచార్యులు వెంకటేశు పేదరికం కేవలం ఆర్థిక కోణంలో కాక సామాజిక కోణంలో పరిశీలించి తగు పథకాలను రూపొందించాలని, సామాజిక పెట్టుబడి, మౌలిక వసతులు, ఆర్థిక వృద్ధి, పునః పంపిణీ వనరుల సంపద, ఐదు అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. పారదర్శకత, వికేంద్రీకరణ విధానాల రూప కల్పనలో తెలంగాణ యోధులు ఆచార్య శివయ్య, పీవీ నరసింహారావు, జి వెంకట స్వామిల పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్, సభాధ్యక్షులు డా కే ప్రేమ్సాగర్, ఉత్సవాల కమిటీ చైర్మన్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, డా మద్దిలేటి డా శ్రీదేవి, అరుణప్రియ, డా కళ్యాణి, డా వై ప్రశాంతి, మారం వెంకట రమణారెడ్డి, తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.






## అంబేద్కర్ విగ్రహం పరిశుభ్ర పరచిన బిజెపి నాయకులు

*చిట్యాల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*



రాష్ట్ర, జిల్లా పార్టీ సూచన మేరకు ఆదివారం చిట్యాల కనకదుర్గ దేవాలయ సెంటర్ వద్ద డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాలను బిజెపి నాయకులు పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. అంబేద్కర్ ఉత్సవ కమిటీ కన్వీనర్ల చికిలంమెట్ల అశోక్, కో కన్వీనర్ పల్లె వెంకన్న గౌడ్, పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కూరెళ్ళ శ్రీనివాస్, జయారపు రామకృష్ణ, దామరోజు నాగరాజు తదితరులు ఉన్నారు.

## భూభారతి చట్టం, కార్యక్రమం ప్రారంభం.

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 13*



రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ధరణితో తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపి దానిని అమలు పరిచేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.కార్యక్రమంలో భాగంగా నేడు మధ్యాహ్నం 3.30 గంటలకు గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భూభారతి చట్టం కార్యక్రమం లాంఛనంగా ప్రారంభము చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమాన్ని నార్కట్ పల్లి మండల కేంద్రంలో ఉన్న రైతు వేదిక ద్వారా మండలంలో ఉన్న రైతులు అందరూ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించుటకు ఏర్పాటు చేశారు మండల వ్యవసాయ శాఖ అధికారులు .మండలంలోని ప్రజా ప్రతినిధులు, రైతుసోదరులు, పాత్రికేయులు,గ్రామ ప్రజలు, రైతులు ఇట్టి కార్యక్రమంలో తప్పనిసరిగా అధిక సంఖ్యలో హాజరై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించి విజయవంతం చేయవలసిందిగా వ్యవసాయ శాఖ తరపున ఆహ్వానించారు.

## శ్రీ బాలాజీ మున్నూరు కాపు సహకార పరపతి సంఘం జిల్లా అధ్యక్షుడిగా చింతనిప్పుల బిక్షపతి

*ములుగు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త :*



ఆదివారం రోజున ములుగు జిల్లా కేంద్రంలో ఎడ్ల సంపత్ మరియు బాణాల సుధాకర్ గార్ల ఆధ్వర్యంలో శ్రీ బాలాజీ మున్నూరుకాపు సహకార పరపతి సంఘం ములుగు జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు జరగగా అట్టి ఎన్నికల్లో శ్రీ బాలాజీ మున్నూరుకాపు పరపతి సహకార సంఘం ములుగు జిల్లా అధ్యక్షులుగా మూడవసారి చింతనిప్పుల బిక్షపతి గారు ఏకగ్రీవంగా నియమితు లయ్యారు. అనంతరం ఎన్నికల నిర్వహణ సభ్యులు మాట్లాడుతూ ఇప్పటికే రెండు సార్లు శ్రీ బాలాజీ మున్నూరుకాపు సహకార పరపతి సంఘం జిల్లా అధ్యక్షులుగా చింతనిప్పుల బిక్షపతి ఎన్నికై మున్నూరుకాపు పరపతి సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపారని, నూతన ఒరవడితో మున్నూరుకాపు సంఘాన్ని ముందుకు తీసుకెళ్లడంలో తన వంతు పాత్ర చాలా చక్కగా పోషించారు. అందుకే మరొకసారి అంటే మూడవ సారి కూడా చింతనిప్పుల బిక్షపతి గారిని ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.నూతన కార్యవర్గంఅధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి ప్రధాన కార్యదర్శి పౌడాల ఓంప్రకాష్ ఉపాధ్యక్షులు తోట తిరుపతి కోశాధికారి సముద్రాల రఘు సంయుక్త కార్యదర్శి ఎ.సురేష్కార్యవర్గ సభ్యులు1. గందే మధు2. జి. రాజు3. జి. బిక్షపతి4. ఎస్. కుమార్ 5. జి. విజేందర్ సహాయ కార్యనిర్వహణ కార్యదర్శి చక్రపు రాజు నూతన కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు.

## తల్లిదండ్రులు లేని లోటును భర్తీ చేయడానికి ప్రయత్నించిన సాలమ్మ

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 13*




తల్లి తండ్రి లేని చరణ్ నాయక్ అనే ఒక అనాథ విద్యార్థి పుట్టినరోజు సందర్భంగా తనకు తల్లిదండ్రులు లేరని బాధపడకుండా ఉండాలని భావించిన నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు కొయ్యడ లింగస్వామి తల్లి కొయ్యడి సాలమ్మ తన జీతం డబ్బులతో కొత్త బట్టలు,250 చాక్లెట్స్ కొనిచ్చి తన తోటి విద్యార్థులకు బాబుచే పంపిణీ చేయించారు.ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల సిబ్బంది నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ నుండి జన్మదిన శుభాశీసులు పొందిన వెంకట్ గౌడ్

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 12*



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజి మంత్రి కేటీఅర్ నుండి జన్మదిన శుభాశీసులు పొందారు మండల యూత్ అధ్యక్షులు పుల్లెంల వెంకట్ గౌడ్.శనివారం ఆయన జన్మదినం సందర్భంగా హైద్రాబాదులో కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు అందుకున్నారు.ఆయన వెంట బోయపల్లి సాయి,చేగోని కళ్యాణ్, గోలి నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు గడువు పొడగించాలి - కెవిపిఎస్

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 13*




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ వికాస్ పథకానికి గడువు తేదీని ఈ నెల ఆఖరి వరకు పొడిగించాలని కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యుడు దండు రవి ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యువతకు స్వయం ఉపాధి కోసం 6 వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించి,రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రవేశపెట్టింది.ఈ పథకానికి దరఖాస్తు సంబంధించి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను,రేషన్ కార్డు తప్పనిసరి చేయడం వలన అవి లేనివారు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే తహసిల్దార్ ఆఫీస్ చుట్టూ తిరగటమే రోజులు గడిచిపోతున్నాయి.మీసేవ సెంటర్లలో సర్వర్ సరిగా పనిచేయకపోవడం వల్ల యువత నాన ఇబ్బందులకుగురవుతున్నారు. ఈ స్వయం ఉపాధి పథకానికి ఇప్పటికే లక్షల దరఖాస్తులు వచ్చినాయి అంటే రాష్ట్రంలో నిరుద్యోగపరిస్థితి ఏరకంగా ఉందో అర్థమవుతుంది. రెండవ శనివారం, ఆదివారం,సోమవారం 14న అంబేద్కర్ జయంతి వరుసగా మూడు రోజులు సెలవులు దినాలు రావడం రాజీవ్ వికాస్ కు చివరి గడువు 14వ తారీకు కావడంతో యువతీ,యువకులు నానా ఇబ్బందులు పడుతున్నారు.కాబట్టి దరఖాస్తు గడువు ఈనెల చివరి వరకు పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## రాజీవ్ యువ వికాసం గడువు తేదీ పొడిగించాలి

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 13** రాజీవ్ యువ వికాసం గడువు తేదీ పొడిగించాలని బీజేవైఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పజ్జూరి వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తు గడువు ఈ నెల చివరి వరకు పొడిగించాలని తెలిపారు. చాలామంది యువకులు వివిధ కారణాలతో పాటు, సర్వర్ డౌన్ కావడంతో దరఖాస్తు చేసుకోలేకపోయారని అన్నారు. ఈనెల 14వ తేదీతో దరఖాస్తు గడువు ముగుస్తుందని, చాలామంది యువకులు కులము, ఆదాయము ధ్రువీకరణ పత్రాలను తీసుకోలేకపోయారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి గడువు తేదీ పొడిగించాలని కోరారు.

# పెట్రోల్ లూజ్ సేల్స్ నిబంధనలకు విరుద్ధం

**పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్**
**డిప్యూటి తహశిల్దార్ మాచన రఘునందన్**



**నల్గొండ ప్రభాతవార్త ఏప్రిల్ 13** పెట్రోల్ బంక్ యజమాన్యాలు బల్క్ లూస్ సేల్స్ కు ఫుల్ స్టాప్ పెట్టాలని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటి తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.ఆదివారం నాడు ఆయన ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కొన్ని పెట్రోల్ బంకు ల వాళ్లు డీజిల్, పెట్రోల్ ను ట్రాక్టర్ లో వచ్చిన డ్రమ్ముల్లో పోసి !!!పంపిస్తున్నారన్న విషయం తన దృష్టికి వచ్చిందని రఘునందన్ అన్నారు.ఇలా ఇంధనాన్ని విడిగా పెద్ద మొత్తం లో విక్రయిస్తే..పెట్రోల్ బంక్ యజమానులు ఇంధనాన్ని బ్లాక్ లో అమ్ముకుంటున్నారు అని జనం భావించే పరిస్థితి తలెత్తగలదని రఘునందన్ హెచ్చరించారు. పీపాల్లో ,డ్రమ్ము ల్లో పెట్రోల్ ,డీజిల్ ను పట్టుకు పోయిన వాళ్లు ఇంధనాన్ని అధిక ధరకు అమ్ముకునే అవకాశం లేకపోలేదని అభిప్రాయపడ్డారు.పెట్రోల్ పేలుడు పదార్థాల కేటగిరి లోకి వస్తుంది కాబట్టే..అగ్నిమాపక పరికరాలు, సాధనాలు ఉన్న ప్రాంగణం లో నే పెట్రోల్ ను అమ్మడం జరుగుతుందని వివరించారు. పెట్రోల్ ను విడిగా బాటిళ్ళ లో విక్రయించవద్దు అని చమురు సంస్థలే ఫ్లెక్సీ లు ఏర్పాటు చేసి ప్రచారం చేస్తున్నాయని చెప్పారు. లూస్ పెట్రోల్ అమ్మితే ఇంధనం లో నాణ్యత లేకున్నా.. ఇంధన కల్తీ కి పెట్రోల్ బంక్ యజమానులే భాధ్యత వహించాల్సి వస్తుందని మాచన రఘునందన్ జాగ్రత్త లు చెప్పారు.

## విద్యారంగ పరిరక్షణకు యుటిఎఫ్ కృషి

**...కాశిరెడ్డి కృష్ణారెడ్డి**



**చింతపల్లి,13ఏప్రిల్,ప్రభాతవార్త:** ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణతోపాటు ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం టిఎస్ యుటిఎఫ్ కృషి చేస్తుందని జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం టిఎస్ యుటిఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బిఎన్‌రెడ్డి నగర్‌లో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి హాజరై యుటిఎఫ్ పతాక ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ,ఉపాధ్యాయ సంక్షేమానికి నిరంతరం పాటుపడుతున్న సంఘం యుటిఎఫ్ అన్నారు. ఉపాధ్యాయులు తమవంతు బాధ్యతతో పని చేస్తూ హక్కుల సాధనకొరకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కోట్ల యాదగిరి,జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పల్లా మధుసూదన్ రెడ్డి, ఎఫ్‌డబ్ల్యూ ఎఫ్ కమిటి సభ్యులు గనిమల్ల శ్రీరాములు,చింతపల్లి మండల అధ్యక్షులు నాగవరం శ్రీనివాస్‌రావు, నాంపల్లి మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ,డిండి మండల కమిటీ సభ్యులు పులిపాటి పరమేశ్వరి, దేవరకొండ డివిజన్ మండలాల కమిటీ సభ్యులు పి.కృష్ణయ్య, ఎస్.వెంకట్‌కుమార్, జి.సంపత్, కె.చిన వెంకటేశ్వర్లు, ఇరిగి స్వామి, ఎన్.ఏడుకొండలు, కె.పరంగి, కె.శ్రీనయ్య, టతి.క్రాంతి, కేశవులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటితో భీమ్ దీక్ష విరమణ

*చింతపల్లి,13ఏప్రిల్,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని హజనాపురం (విజ్ఞానపురం) గ్రామంలో మహనీయుల మాసాన్ని పురస్కరించుకొని మాన్యవర్ కాన్సిరాం జన్మదినం మార్చి 15న భీమ్ దీక్షను ప్రారంభించి ఆదివారంనాటికి దీక్ష ముగింపు కార్యక్రమాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన మహనీయులు సాధించిన విజయాల స్ఫూర్తితో యువతలో నిద్రాణంగా ఉన్న శక్తి సామర్థ్యాలను వెలికి తీసి మన జాతుల ఆత్మగౌరవ ప్రదీప్తికి ,దేశాబి వృద్ధికి వినియోగించడమే ఈ దీక్ష ముఖ్య ఉద్దేశమన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చెట్టుపల్లి నాగరాజు,ప్రధాన కార్యదర్శి కంబాలపల్లి ఏడు కొండలు, కార్యదర్శి కలకొండ వంశి,తంగళ్ల మహేష్,కంబాలపల్లి మణి స్వరూప్, హిమాన్స్, శేఖర్,మాజీ సంఘం అధ్యక్షుడు చెట్టుపల్లి చిరంజీవి, కంబాలపల్లి శ్రీశైలం,శెట్టిపల్లి అనంతం,తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*కొండమల్లేపల్లి,13ఏప్రిల్,ప్రభాతవార్త:*




మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2009సంవత్సరపు పదవ తరగతి విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని జనప్రియ గార్డెన్‌లో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించుకున్నారు. వారంతా ఒకే చోట కలుసుకుని ఆలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనంద పడ్డారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు జ్ఞాపికలు అందజేసి, శాలువాలతో సన్మానించారు.ఈకార్యక్రమంలో గురువులు పల్లా వెంకట్‌రెడ్డి, దామెర మురళి, వనం చంద్రమౌళి, జయరాములు, బాల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు,వెంకటయ్య,చంద్రయ్య,ఆర్గనైజర్ రాజశేఖర్,పూర్వ విద్యార్థులు నిరంజన్,అక్బర్,బాలకృష్ణ,శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసీ ఎక్స్‌అఫిషియో డైరెక్టర్ రఘుమారెడ్డికి ఘన సన్మానం

*చిట్యాల రూరల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) ఎక్స్ అఫిషియో డైరెక్టర్ గా ఆదివారం పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈసందర్భంగా ఆగ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి, వరి కంకులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి నరసింహ గౌడ్, ఆంజనేయ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కొంపెల్లి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ మాజీ అధ్యక్షులు టేకుల అంజిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఏనుగు పద్మారెడ్డి, కాటం సత్తయ్య, నాయకులు అంతటి రాజు, వట్టిపెల్లి మల్లేష్, అంశల శ్రవణ్ కుమార్, గోలి నరేష్, బైకాని స్వామిపాల్గొన్నారు.




## 15న రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ రాక

*దేవరకొండ, ఏప్రిల్ 13, ప్రభాత వార్త: ,*

జాతీయ ఆహార భద్రత చట్టం 2013 అమలు పరిశీలన నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్, సభ్యులు ఈనెల 15 న దేవరకొండ, కొండ మల్లేపల్లి మండలాలలో క్షేత్రస్థాయిలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఆహార కమిషన్ ఒకరోజు పర్యటనలో భాగంగా అదే రోజు ఉదయం 9:30 నుండి సాయంత్రం 4 గంటల వరకు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, చౌక ధర దుకాణాలు, అంగన్వాడి కేంద్రాలు, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రా లను తనిఖీ చేసి జాతీయ ఆహార భద్రత చట్టం 2013 అమలు తీరును పరిశీలిస్తారని ఆమె తెలిపారు.రాష్ట్ర ఆహార కమిషన్ పర్యటన దృష్ట్యా సంబంధిత విద్య, వైద్య ఆరోగ్య ,పౌరసరఫరాలు ,ఫుడ్ సేఫ్టీ, మహిళా శిశు సంక్షేమ, తదితర శాఖల అధికారులు కమిషన్ పర్యటనకు హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

## ఆహార భద్రత చట్టం -2013 అమలు తీరును పరిశీంచనున్న చైర్మన్

*కొండమల్లేపల్లి,13ఏప్రిల్,ప్రభాతవార్త:*

జాతీయ ఆహార భద్రత చట్టం 2013 అమలు పరిశీల నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ చైర్మన్ ,సభ్యులు ఈనెల 15న నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి ,దేవరకొండ మండలాల్లో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక రోజు పర్యటనలో భాగంగా వారు మంగళవారం కొండమల్లేపల్లి ,దేవరకొండ మండలాల్లోని పాఠశాలల్లో మద్యాహ్న భోజనం,చౌకధరల దుకాణాలు,అంగన్వాడీ కేంద్రాలు,ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి,జాతీయ ఆహార భద్రత చట్టం2013 అమలు తీరును పరిశీలిస్తారని తెలిపారు.రాష్ట్ర ఆహార కమీషన్ పర్యటన దృష్ట్యా సంబందిత విద్య,వైద్య,ఆరోగ్య ,పౌరసరఫరాలు,ఫుడ్ సేఫ్టీ ,మహిళా శిశు సంక్షేమ,తదితర శాఖల అధికారులు కమీషన్ పర్యటనకు హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.

## పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి విపంచి ఫౌండేషన్ చేయూత

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో సరైన విద్యావకాశాలు లేని పేద విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇవ్వడంతో పాటు అందుకు అవసరమైన స్టడీ మెటీరియల్స్ ను అందజేసి గురుకుల ప్రవేశ పరీక్షలో వివిధ పాఠశాలలో సీట్లు సాధించేందుకు విపంచి ఫౌండేషన్ విద్యాభివృద్ధికి చేయూతనిచ్చిందని ఆఫౌండేషన్ చైర్మెన్ అనుముల శ్రీనివాస్ తెలిపారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఆదివారం విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓకార్యక్రమంలో ఫౌండేషన్ ద్వారా శిక్షణ పొంది గురుకుల ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఐదో తరగతిలో సీట్లును సాధించిన విద్యార్థులను ఆయన అభినందించి, నిఘంటువులను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌండేషన్ ద్వారా ఐదో తరగతి గురుకుల ప్రవేశ పరీక్షకు పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు 40రోజుల పాటు ఆన్లైన్ ద్వారా ఉచితంగా కోచింగ్ ఇవ్వడంతో పాటు పోటీ పరీక్షల మెటిరియల్స్ అందజేసి విద్యాభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. పౌండేషన్ సహకారంతో ఆన్లైన్లో కోచింగ్ పొందిన చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి, బోయగుబ్బ, రామన్నపేట మండలంలోని తుమ్మలగూడెం, వెల్లంకి, నార్కట్ పల్లి మండలంలోని బ్రాహ్మణవెల్లెంలలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన సుమారు 16 మంది విద్యార్థులు గురుకులాల్లో సీట్లును సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకంటి సతీష్, పబ్బతి సిద్దార్థ, మానస, సయ్యద్ అమీషా, నిఖిత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అకాల వర్షంతో అన్నదాతకు అపార నష్టం

మోటకొండూర్ ఏప్రిల్ 13 ప్రభాతవార్త

నేలరాలిన వరి ధాన్యం, పండ్లతోటలురైతన్నలు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు కళ్ళముందే వడగండ్ల వాలతో వరి ధాన్యం , పండ్ల తోటలు



రాలిపోతుంటే కన్నీరు పెట్టారు వడగళ్ల రైతన్నకు అపార నష్టం మిగిల్చింది. ఆదివారం సాయంత్రం మండల కేంద్రంలో ఈదురు గాలులు ఒక మోస్తారు వర్షం పడింది మండల పరిధిలో ని చందపల్లి ,చామాపూర్, తేర్యాల, చాడ తదితర



గ్రామాలలో వడగండ్ల వాన తో పంటలన్నీ పూర్తిగా ధ్వంసం అయ్యాయి చేతికందే దశలో ఉన్న పంటలు దెబ్బతినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు పంటకు పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితిలో ఉందని రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు ఒకపక్క భూగర్భ జలాలు అడుగంటిపోయి బోరు బావులు సైతం ఎండిపో యాయి దానితో పంటలన్నీ ఎండిపోగా మిగిలిన పంటలు చేతికి వచ్చే సమయానికి వడగళ్ల వాళ్లతో వరి ధాన్యం రాలిపోవడంతో దిక్కుతోచని స్థితిలో రైతులను ఆవేదన వ్యక్తం చేశారు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల లో అక్కడక్కడ వరి ధాన్యం తడిసి పోయాయి చామాపూర్ గ్రామంలో గాలివానకు నేలరాలిన విద్యుత్ స్తంభం మండలంలో 40!! నుండి 50!! వరకు వరి కోతలు కోయగా మిగిలిన పంటలు వడగండ్ల వానకు ధాన్యం రాలడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో



కొట్టుమిట్టాడుతున్నారు అధికారులు నష్టపోయిన పంటలను పరిశీలించి ఎకరాకు 30 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించాలని రైతులను ఆదుకోవాలని కోరారు

# అలంకారప్రాయంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు

## ప్రచార అర్బాటం కోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

హుజూర్‌నగర్ రూరల్, ప్రభాతవార్త:

ప్రచారం అర్బాటం కోసమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులను మోసం చేస్తున్నారని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి విమర్శించారు.ఆదివారం అమరవరం గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 25రోజుల క్రితమే వరికోతలు మొదలైనప్పటికి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదని అన్నారు. కేంద్రాలు ప్రారంభించిన చోట ధాన్యంకొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రభుత్వమే



అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేసి క్వింటాకు ఎంఎస్‌పి రూ2,320 తోపాటు బోనస్ 500రూపాయలు కలిపి రైతులకు 2,820 రూపాయలు చెల్లిస్తామని ఇచ్చిన హామీ అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని మండిపడ్డారు. సన్నరకం వడ్లకు క్వింటాకు మిల్లర్లు రూ 2,100నుండి 2,200 మాత్రమే చెల్లిస్తున్నారని చెప్పారు.రైతులు కనీస ధర ఇవ్వాలని అడిగితే ధాన్యాన్ని వెనక్కి తీసుకెళ్ళమని మిల్లర్లు బెదిరిస్తున్నారని రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారని వాపోయారు.పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నియోజకవర్గం లోనే ఈ పరిస్థితి ఉంటే రాష్ట్రంలోని రైతాంగం పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. మిల్లర్స్ ఒక్కో బస్తాకు రెండు కేజీలు కోతలు పెడుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గత కేసిఆర్ ప్రభుత్వంలో ఎటువంటి కష్టాలు లేకుండా రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసిందన్నారు. రైతులపట్ల నిర్లక్ష్యం వీడి గిట్టుబాటు ధర తో వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు . సమావేశంలో మండల ప్రధానకార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నభి,గుజ్జుల సుజాత అంజిరెడ్డి ,పత్తిపాటి రమ్య నాగరాజు,కామిశెట్టి వెంకటేశ్వర్లు,ఉస్తెల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాటికల్ లో మహనీయుల విగ్రహాల ను ఆవిష్కరించిన వేముల వీరేశం

నకిరేకల్ ప్రభాతవార్త ఏప్రిల్ 13



నకిరేకల్ మండలం తాటి కల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జ్యోతిరావ్ పూలే !! బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ లను ఆవిష్కరించిన.,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ సందర్భంగా మాట్లా డుతూ :నకిరేకల్ మండలంతాటికల్ గ్రామంలో మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడం అభినందనీయం..ఆ మహనీయుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాల అనుకూలంగా రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శీది వర్గీకరణ చేశారు..శీది కమ్యూనిటి హల్ నిర్మాణం పూర్తి చేసుకుందాం.. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ .పూ జర్ల శంబ్బయ్య .చామల శ్రీనివాస్. మున్సిపల్ చైర్మన్. రజిత. శ్రీనివాస్ గౌడ్ .పిఏసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర రావు మామిడి సర్వయ్య లింగాల వెంకన్న బొజ్జ సుందర్ తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా కంఠ మహేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం

చిట్యాల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త




పట్టణంలోని శ్రీ సురమాంబ సామెత కంఠమహేశ్వర స్వామి ఆలయ వార్షికోత్స్నవ సందర్భంగా చిట్యాల మండల గౌడ సంఘం అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ సాత్విక దంపతులు కూతురు క్లిన్ కార తో కలిసి ప్రత్యేక పూజలు చేసి అభిషేకం, హోమం నిర్వహించారు. గౌడ కులస్తులకు ఆరాధ్య దైవమైన కంఠమహేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి కృషి చేసినట్లు, భవిష్యత్తులో కూడా అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ,, సురేందర్, కూనూరుమహాలక్ష్మి ్మ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం తో అన్నదాతకు కష్టాలు



ఆలేరు ఏప్రిల్ 13 ప్రభాతవార్త

రైతన్నలు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు కళ్ళముందే వడగండ్ల వాలతో వరి ధాన్యం ,25 ఎకరాల పండ్ల తోటలు రాలిపోతుంటే కన్నీరు పెట్టారు వడగళ్ల రైతన్నకు అపార నష్టం



మిగిల్చింది. ఆదివారం సాయంత్రం మండల కేంద్రంలో ఈదురు గాలులు ఒక మోస్తారు వర్షం పడింది మండల పరిధిలో ని పెటేల్ గూడెం, టంగుటూరు, శారజీపేట, గుండ్లగూడెం, తదితర గ్రామాలలో వడగండ్ల వాన తో పంటలన్నీ పూర్తిగా ధ్వంసం అయ్యాయి చేతికందే దశలో ఉన్న పంటలు దెబ్బతినడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు పంటకు పెట్టిన పెట్టుబడి కూడా రాని పరిస్థితిలో ఉందని రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి జాలపు సురేందర్ రెడ్డి రైతుల కు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఫసల్ బీమా యోజన ఆదుకోవాలని చూస్తే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఫసల్ బీమా యోజన పథకం నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. పంట నష్టపోయిన రైతులను నష్టపరిహారం ప్రభుత్వమే బాధ్యతను ఉంచాలని డిమాండ్ చేశారు.

# గ్రామీణ వైద్యుల సంఘం వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలి

యాదగిరిగుట్ట ,ఏప్రిల్ 13 ప్రభాతవార్త

స్తుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం వార్షికోత్స వాన్నీ విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య అన్నారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో



ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వార్షికోత్సవ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22న భువనగిరి పట్టణ కేంద్రంలోని ఎంఎన్ఆర్ ఫంక్షన్ లో జిల్లా గ్రామీణ వైద్యుల సంఘం 8 వ వార్షికోత్స వాన్ని నిర్వహిస్తున్నట్లు అధిక సంఖ్యలో గ్రామీణ వైద్యులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కందిగట్ల లక్ష్మయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిసికే నర్సింగరావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శంకర్, తుర్కపల్లి మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు పెండెం రవి ,యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు మల్లేష్, గుండాల మండల అధ్యక్షుడు వెంకన్న, సీనియర్ గ్రామీణ వైద్యుడు పెంటయ్య, సోమ లింగాచారి పాల్గొన్నారు

# దళిత వాడల్లో సాధుసంపతుల పర్యటన..సహపంక్తి భోజనం

*మిర్యాలగూడ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త*

హిందూధర్మంలో ఎలాంటి కుల వివక్ష లేదని సాధుపరివార్ అధ్యక్షుడు శ్రీశ్రీ శ్రీనివాసానందస్వామీజి, శ్రీశివరు( పేర్కొన్నారు. శివాజీ హిందు ఉత్సవ సమితి అధ్వర్యంలో నిర్వహించినవీరహనుమాన్ విజయయాత్ర సందర్భంగా మిర్యాలగూడకు వచ్చిన సాధుసంతులు అదివారం మిర్యాలగూడ మండలం బాదలాపురంలోదళితవాడలో పర్యటించారు. అనంతరం దళితుల ఇళ్లలో సహపంక్తి భోజనం చేసిన స్వామీజిలు మాట్లాడుతూ ఈ చరాచరసృష్టిలోసర్వ మానవులు సమానమేనని ఉద్ఘాటించారు. హైందవ ధర్మలో కులాల పేరిట కించపర్చడం, వివక్ష చూపడం లేదని తెలిపేందుకే దళితవాడలో పర్యటించామన్నారు. సనాతన ధర్మం చెట్టును, పుట్టను గట్టును, జీవులన్నింటిని, ప్రకృతిని గౌరవించి పూజించమని నేర్పినధర్మం మనుషుల పట్ల మాత్రమే ఎలా వివక్ష చూపుతుందన్నారు. కావాలనే కొందరు వ్యక్తులు ధర్మ వ్యతిరేకంగా బోధనలు చేస్తున్నారని,అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండి హైందవులంతా ఒకే



కుటుంబ సభ్యులుగా కలిసిమెలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలోప్రముఖ వాస్తు సిద్ధాంతి విశ్వహిందూ పరిషత్ జిల్లా సహాయ కార్యదర్శి మామిడి సత్యనారాయణయాదవ్, రాష్ట్రీయ శివాజీసేన అధ్యక్షుడుతాడోజు శ్రీనివాస్‌చారి, శివాజీహిందూ ఉత్సవ సమితి సభ్యులు పగడాల క్రాంతికుమార్, వంశి, శ్రీకాంత్, నాగరాజు, మణి, ప్రశాంత్‌తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

# ప్రతి ఒక్కరూ సామాజిక సేవలో ముందుండాలి

## -కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిరెడ్డి శేఖర్‌రెడ్డి

*మిర్యాలగూడ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరూ సామాజి సేవలో ముందుండాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిరెడ్డి శేఖర్‌రెడ్డి అన్నారు. అదివారం మిర్యాలగూడ మండలం అవంతీపురంలోని గురుసాయివెల్ఫేర్ అసోసియేషన్ వృద్ధాశ్రమంలో మిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామానికి చెందిన యువనేత సైదిరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా కేక్‌కట్ చేసి పండ్లు, అన్నదానం పంపిణీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ యువత స్వచ్ఛందంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు.వృద్ధాశ్రమ నిర్వాహకులు సైదిరెడ్డి సేవాభానాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సుధీర్‌రెడ్డి,సజ్జల రాజిరెడ్డి, రేవంత్‌రెడ్డి, గాలి జానీరెడ్డి, విక్రాంత్‌రెడ్డి, మాజీద్, శ్రీకాంత్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు చేయలేదు పైగా దాడి చేసిండ్రు

## -న్యాయం చేయాలని పోలీస్‌స్టేషన్ ఎదుట బాధితుల అందోళన

*మిర్యాలగూడ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త*



ధాన్యం విక్రయించేందుకు మిల్లుకి వెళ్లిన రైతుపై మిల్లు యాజమాన్యం, సిబ్బంది దౌర్జన్యం చేసి దాడి చేసినఘటన మిర్యాలగూడ మండలం బాదలాపురంలో జరిగింది. పోలీసులు సైతం మిల్లు యాజమాన్యానికిమద్దతు తెలపడంతో బాధిత కుటుంబం మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్ ఎదుట అందోళన చేశారు. బాధితుడి భార్య లావణ్య,సోదరుడు సైదులు తెలిపి వివరాల ప్రకారం. మిర్యాలగూడ మండలం బాదలాపురం శివారులోని సూర్యతేజ రైస్ మిల్లు వద్దకు నాగరాజు, సైదులు మరికొంతమంది రైతులు వెళ్లగా తాము ధాన్యం కొనమని అన్నారు. ఎందుకు కొనరు అని అడిగినందుకు మిల్లు యాజమానులు రంగనాథ్, విజయసాయిరెడ్డి, గుమస్తాలు వచ్చి మూకుమ్మడిగా ఎగబడి దాడికి పాల్పడ్డారని తెలిపారు.ఈ క్రమంలో అక్కడికి చేరుకున్న రూరల్ పోలీసులు తాము చెప్పేది వినకుండా తమను నిర్బందించే ప్రయత్నం చేశారని, ఈ ఘటనలోనాగరాజుకి గాయాలై అస్వస్థతకు గురికాగా చికిత్స నిమిత్తం ప్రైవేట్ అసుపత్రికి తరలించినట్లు తెలిపారు. పోలీసులు సహకరించకపోవడం వల్లనే నాగరాజు గాయనడి ఐసియూలో చికిత్స పొందుతున్నాడనిఅరోపిస్తూ అదివారం బాధిత కుటుంబ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున రూరల్ పోలీస్‌స్టేషన్ వద్దకు చేరి న్యాయం చేయాలని స్టేషన్ ఎదుట అందోళనకు దిగారు.పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో మిర్యాలగూడ రూరల్, వన్‌టౌన్ సిఐలు పిఎన్‌డి ప్రసాద్, మోతిరామ్‌లు అందోళన కారులతో మాట్లాడిసిసి పుటేజి పరిశీలించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో అదోళణ విరమించారు.

# సన్న బియ్యం లబ్దిదారుని ఇంట్లో సహపంక్తి భోజనం

*మిర్యాలగూడ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా అదివారంమిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్), ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌ల అదేశాలతోపార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బెద్దూరి వెంకట్‌రెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగంట్ల లింగయ్యయాదవ్‌ల అధ్వర్యంలో సన్న బియ్యం లబ్దిదారుడు రెమడాల శ్రీనుపీరమ్మ దంపతుల ఇంట్లో సహపంక్తి భోజనం చేశారు. అనంతరంవారు మాట్లాడుతూ దేశంలోనే మొదటిసారిగా ప్రభుత్వచౌకధరల దుకాణం ద్వారా అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీంతో ప్రతి పేద కుటుంబానికి నెలకు సుమారు రూ.1500లు అదా అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అరుణబలరాంనాయక్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిరెడ్డి శేఖర్‌రెడ్డి, సజ్జల అనంతరెడ్డి,గాలి సత్యనారాయణరెడ్డి, సజ్జల గోపిరెడ్డి, అశీర్వాదం, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ సెక్రటరీ షేక్ జాను, చెన్నారెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ వద్దు.. ప్రాణమే ముద్దు

## ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్




*చౌటుప్పల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త*

మత్తు, మద్యపాణీకాలకు బాసినలై జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతకు సందేశాలతో కనివిప్పు కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు వచ్చినట్లు ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ తెలిపారు. చౌటుప్పల్‌లో ఆదివారం సంతను పురస్కరించుకుని అధిక సంఖ్యలో యువత వస్తారన్న సమాచారంపై సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాద్యాయునిగా పనిచేస్తున్న ప్రభాకర్ తనదైన శైలిలో మత్తు, మద్యపాణాలపై ప్రజలకు అవగాహ కల్పించారు. మద్యపానం, ధూమపానం అరోగ్యానికి హానికరమని, డ్రగ్స్ వద్దు.. ప్రాణమే ముద్దు.. నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలతో పంపిణీ చేస్తూ మైక్ ద్వారా విచిత్ర వేషదారణతో ప్రజలకు అవగాహన కల్పించారు.

# చిరు వ్యాపారులపై గిరిగిరి ఫైనాన్స్ దందా

*కూసుమంచి, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త) :*

కూసుమంచి పట్టణంలో చిరు వ్యాపారులు గిరిగిరి ఫైనాన్స్ కోరల్లో చిక్కుకొని విలవిలలాడుతున్నారు. వడ్డీ వ్యాపారుల ఆగడాలకు తీవ్రంగా నష్టపోతున్నారు. రిజిస్ట్రేషన్ లేని ఫైనాన్స్‌లతో పాటు అక్రమ చీటీ వ్యాపారులు మితిమీరిన వడ్డీ వసూలు చేస్తూ వ్యాపారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. వ్యాపారాలు అభివృద్ధి చేసుకోవాలనే తపనతో ఎవరికి వారే సొమ్ములు పొందుతున్నా, అధిక వడ్డీతో పాటు చెల్లింపుల్లో చిన్న లోపం వచ్చినా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వడ్డీ వ్యాపారుల వద్ద రోజువారీ ఫైనాన్స్ తీసుకోవాల్సిన పరిస్థితుల్లో, ఒక్క రోజు కిస్తీ ఆలస్యం అయితే వడ్డీకి వడ్డీ వేస్తూ రెండింతలు డబ్బులు వసూలు చేస్తున్నారని చిరు వ్యాపారులు వాపోతున్నారు. మార్కెట్‌లో పెరిగిన పోటీ, కుటుంబ అవసరాల నిమిత్తం పనిచేస్తూ వడ్డీ కట్టడం మరింత కష్టంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చీటి వ్యాపారుల అక్రమ కార్యకలాపాలు కూడా వ్యాపారులకు తలనొప్పిగా మారాయి. చీటి డబ్బులు సమయానికి ఇవ్వక, డైలీ ఫైనాన్స్‌ల కోసం డబ్బులు నిలిపి వేస్తున్నారని బాధితులు చెబుతున్నారు. కొంతమంది పోలీసు అధికారులు గతంలో చర్యలు తీసుకున్నారు. కానీ ప్రస్తుతం దృష్టి సారించకపోవడంతో ఈ వీరి ఆగడాలు మరింత పెరిగిపోతున్నాయి. ప్రభుత్వ అధికారులు, స్థానిక పోలీసులను అప్రమత్తం చేసి, రిజిస్ట్రేషన్ లేని ఫైనాన్స్‌లను, అక్రమ చిట్టి వ్యాపారాలను నిరోధించి తమ జీవితాలలో వెలుగు నింపాలని చిరు వ్యాపారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల సంక్షే మానికి ఈ వ్యాపారాల నియంత్రణ తక్ష ణం అవసరమని పట్టణ ప్రజలు



## ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు



*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :*

పాస్టర్ ఊటుకూరి రాజు ఆధ్వర్యంలో హుజూర్నగర్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీ నందు గల గుడ్ న్యూస్ ప్రార్థన మందిరంలో ఆదివారం క్రైస్తవ భక్తులు అనేకులు ఈత మట్టలు పట్టుకొని బజార్లలో ఊరేగింపు లు చేస్తూ హోసన్నా జయం, దావీదు కుమారునికి జయహో అంటూ ఉత్సాహ గానాలతో ఊరేగింపు కార్యక్ర మాన్ని నిర్వహించారు. మట్టల ఆదివారం కార్యక్రమంపురస్కరించుకొని దేశం,రాష్ట్ర మంతా క్షేమంగా ఉండాలని ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ కార్యక్ర మంలో స్థానిక సంఘ సభ్యులు, అనేకులు, చిన్నపిల్లలు పాల్గొన్నారు

## నేడు నియోజకవర్గస్థాయి టిఆర్ఎస్ సమావేశం

*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 13, ప్రభాత వార్త :*

సోమవారం రోజు సాయంత్రం 3:30 గంటలకు హుజూర్ నగర్ పట్టణంలోని కోదాడ రోడ్డు లో గల లక్ష్మీ న్ర నరసింహ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ నందు నియోజకవర్గ స్థాయి బి ఆర్ ఎస్ పార్టీ సమావేశం నిర్వహిస్తున్నట్టు మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ లు తెలిపారు. ఈనెల 27న వరంగల్ ఎల్కతుర్తి లో జరిగే భారత రాష్ట్ర సమితి సిల్వర్ జూబ్లీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి సమావేశం నిర్వ హించడం జరుగుతుందన్నారు.. ఈ సమావేశానికి మాజీ మంత్రి గుంత కండ్ల జగదీష్ రెడ్డి , బి ఆర్ ఎస్ పార్టీ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి తోపాటు జిల్లా, నియోజ కవర్గ నాయకులు హాజరవుతారని వారు తెలిపారు.

## శుభవార్త చర్చి ఆవరణలో పోస్టర్ ఆవిష్కరణ



*మఠంపల్లి. ఏప్రిల్ 13 ప్రభాతవార్త.*

తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద చర్చిగా పేరుగాంచిన శుభవార్త దేవాలయం తిరునాళ్లు ఈనెల 25న జరగనున్న సందర్భంగా ఆదివారం చర్చి ఆవరణలో శుభోదయం యువజన సంఘం,చర్చి పెద్దల సమక్షంలో 26న జరగనున్న ఎద్దుల బండలాగు బల ప్రదర్శన పోటీల పోస్టర్ చర్చి ఫాదర్ మార్టిన్ పసల ఆవిష్కరించారు ఈ సందర్భంగా చర్చి ఫాదర్ మార్టిన్ పసల శుభోదయ యువజన సంఘం అధ్యక్షుడు జయభారత్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు విభాగాల్లో జరగనున్న ఎద్దుల పందాలకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో ఎద్దుల జతలు రానున్నాయని తిరునాళ్ల సందర్భంగా ప్రతి సంవత్సరం ఎద్దుల బలప్రదర్శన పోటీ లు నిర్వహించడం జరుగుతుందని అన్నారు గెలుపొందిన విజేతలకు నాలుగు విభాగాల్లో 10 లక్షల రూపాయలు నగదు ప్రోత్సాహక బహుమతులు అందివ్వడం జరుగుతుందని వారన్నారు ఈ కార్యక్రమంలో ఆ దూరి మధుసూదన్ రెడ్డి బోయపాటి ఆంటోనీ రెడ్డి గోపు బాల రెడ్డి గాదే పవన్ రెడ్డి తుమ్మ జోసెఫ్ రెడ్డి సలిబండ్ల రాకేష్ రెడ్డి కందుల కిరణ్ కుమార్ రెడ్డి సలిబండ్ల జోసెఫ్ రెడ్డి కాకుమాను జోసెఫ్పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. ఏప్రిల్13 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ న్ర నరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి న్ర చెంచులక్ష్మి న్ర సమేత శ్రీ లక్ష్మీ న్ర నరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ న్ర నరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది,

## రైతుల ధాన్యం పూర్తిగా కొనాలి



*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 13, ప్రభాత వార్త :*

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలైన ఐకెపి కేంద్రాలను పెంచడంతో పాటు రైతుల వద్ద ఉన్న ధాన్యం పూర్తిగా కొనుగోలు చేసేలా వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులు చర్య లు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గి బ్రహ్మం అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని వ్యవసాయ క్షేత్రాల్లో రైతులు ఏర్పాటు చేసుకున్న వరి రాశులను రైతుల తో కలిసి పరిశీలించిన అనంతరం ఆయ న మాట్లాడుతూ రైతులు పండించిన వడ్లను పొలాల్లోనే ఐకేపీ కొనుగోలు కేంద్రాలు కొనకపోవడంతో అనుకోని వర్షాలతో ధాన్యం తడిసి రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనుకోని వర్షాల వల్ల ధాన్యం తడిసిన రైతుల పంట కొనుగోలు చేసి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని అన్నారు. ఈ కార్య క్రమం లో రైతులు మంగారెడ్డి, రవీందర్ రెడ్డి, వేణు, పచ్చిపాల గోపి రేపాకుల ఎంకన్న పాల్గొన్నారు.

## వనజీవి రామయ్యకు ఘన నివాళులు



*నేరేడుచర్ల ఏప్రియల్ 13 ప్రభాతవార్త*

దివంగత పద్మశ్రీ వనజీవి ధరపల్లి రామయ్యకు ఆదివారం నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఘనంగా నివాళులర్పించింది. ఈ సందర్భంగా వనజీవి రామయ్య చిత్రపటానికి లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి , జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి లు పూలమాలలు వేసి నివాళులర్పించారు.రామయ్య తన జీవితం అంతా ప్రకృతి పరిరక్షణకు అంకితమై కోటి మొక్కలు నాటి మన సమాజానికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. ఆయన మార్గాన్ని అనుసరిస్తూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, క్లబ్ కోశాధికారి షేక్ యూసుఫ్, యడవల్లి సత్యనారాయణ రెడ్డి, సుంకర క్రాంతి కుమార్, శ్రీనివాస్ , నిమ్మగడ్డ సుబ్బారావు,పొనుగోటి జంగయ్య, బాజీ, ఇంజమూరి రాజేష్, జింకల భాస్కర్ పాల్గొన్నారు.

## రత్నకుమార్ కు సన్మానం



*నేరేడుచర్ల ఏప్రియల్ 13 ప్రభాతవార్త*

కవి, రచయిత, నటుడు, దర్శకుడు గా సుపరిచితుడై రాష్ట్రస్థాయి కవితా పోటీల్లో తృతీయ బహుమతి సాధించిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నందిగామ రత్నకుమార్ ను క్రాంతినికేతన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం పెంచికల్ దిన్నె గ్రామంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్రాంత్ నికేతన్ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సుంకర క్రాంతి కుమార్, ప్రముఖ న్యాయవాది సుంకర ప్రదీప్తి లు మాట్లాడుతూ ప్రజలను చైతన్య పరిచేందుకు 300కు పైగా పాటలు రచించి, తన కవితలతో , సామాజిక అంశాల నేపథ్యంలో చిన్న చిత్రాలు నిర్మిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న రత్నకుమార్ సేవలు అభినందనీయమని ప్రశంసించారు.

## హుజూర్ నగర్ వార్త

## శ్రీసూర్యదేవునికి ఘనంగా సహస్రనామ అర్చనలు



*మేళ్లచెరువు ఏప్రిల్ 13 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీకోదండ రామాలయంలో ఆదివారం సందర్భంగా శ్రీసూర్యదేవునికి సహస్రనామ అర్చనలు, సూర్య నమస్కారములు, అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లోశివవిష ్ణవర్ధనశర్మ,శివధనుంజయశర్మ,సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహన కృష్ణమాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్య లు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బీపీ మండల్ కు ఘన నివాళులు



*నేరేడుచర్ల ఏప్రిల్ 13 ప్రభాతవార్త*

బీసీల ఆరాధ్య దైవం, రిజర్వేషన్ పితామహుడు బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిందెశ్వరి ప్రసాద్ వర్ధంతి సందర్భంగా నేరేడుచర్ల లోని ప్రధాన కూడలిలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ జనాభాలో 80!! వారికి పైగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాల అభ్యున్నతే దేశ అభ్యున్నతిగ భావించి వారికి విద్య ఉద్యోగ ఉపాధి రంగాలలో రాజకీయ రంగంలో రిజర్వేషన్ కల్పించాలని దేశవ్యాప్తంగా పర్యటించి ఆయా జాతుల జీవన విధానాన్ని సమగ్రంగా అధ్యయనం చేసి కేంద్ర ఉద్యోగాల్లో 27!! రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచన చేసి అమలు చేసిన ఘన చరిత్ర బిందెశ్వరి ప్రసాద్ ది అని పేర్కొన్నారు, ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేపట్టి స్థానిక సంస్థల్లో విద్యా ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించాలని శాసనసభలో బిల్లు ఆమోదించి కేంద్రాన్ని పంపిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు, తక్షణమే కేంద్ర ప్రభుత్వం అట్టి బిల్లును షెడ్యూల్ లో చేర్చి బీసీలకు న్యాయం చేయాలని లేని పక్షంలోబీసీ జేఏసీ ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నేత రాపోలు నవీన్ ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరి మల్లయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ధర్మసమాజ్ పార్టీ నేత అవిరేండ్ల నాగేందర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కొమ్రరాజు వెంకట్, ఏసు పాదం చిలకరాజు సైదులు,ఏసు తదితరులు పాల్గొన్నారు

## ఇతర శాఖలకు ఆదర్శంగా నిలుస్తుందన్న కమిషనర్



*రాజాపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త*

రాజాపేట మండలం నమిల గ్రామంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన గీతా కార్మికుడు పాల సిద్ధులు గౌడ్ కుటుంబానికి ఆదివారం గౌడ కులస్తులు చేయూతనిచ్చారు. గౌడ యూనిఫామ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆదిలాబాద్ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పుల్లెంల రవీందర్ కుమార్ గౌడ్, ఖమ్మం ఎక్సైజ్ సూపరింటెంట్ గణేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రం గౌడ్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ రవీందర్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తమ డిపార్ట్మెంట్ కాకుండా ఇతర గౌడ సోదరులు కూడా ఆర్థికంగా ఎదిగిన వారు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు దూడల రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్, కొలనుపాక గౌడ సంఘం అధ్యక్షులు మాసపేట రాజు గౌడ్,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు సైదులు, విష్ణు, మలక్పేట్ ఎక్సైజ్ సీఐ నరేందర్, దీపిక, ఆలేరు సిఐ బోయపల్లి నాగరాజు పాల్గొన్నారు. సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు, నమిల కులస్తులు కృతజ్ఞతలు చెప్పారు.

## రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన

*రాజాపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా ఏరువాక కేంద్రం, వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్ విద్యార్థినుల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మూటకొండూరు గ్రామ పంచాయతీ భవనం వద్ద రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన ఉంటుందని ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.అనిల్ కుమార్ తెలిపారు., రైతుల శాస్త్రవేత్తల ముఖాముఖి చర్చాగోష్టి ఉంటుందని, రైతులు తమ సందేహాలను శాస్త్రవేత్తల వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారుల ద్వార నివృత్తి చేసుకోవాలని కోరారు. పంటలను కోతుల, అడవి పందుల, నెమళ్లు ఇతర పక్షుల నుండి రక్షి ంచుటకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రదర్శన ద్వార తెలియజేస్తారన్నారు. రానున్న వానాకాలంలో సాగుకు అనుకూలమైన అధిక దిగుబడులనిచ్చే వరి రకాల గురించి వివరిస్తారని,ఈ కార్యక్రమంలో రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ ఉద్యాన శాఖ అధికారులు, కళాశాల విద్యార్థినులు పాల్గొంటారని వివరించారు.

## గౌటే ఫౌండేషన్ సాయం

*రాజాపేట ఏప్రిల్ 13 ప్రభాతవార్త*

రాజాపేట మండల కేంద్రంలో గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన దొంతి పెద్ద వెంకులు కుటుంబానికి ఆదివారం గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు చుంచు నారాయణ, పూస రాజు, దొంతి శ్రీకాంత్, నాగపూర్ ప్రవీణ, గౌటే కృష్ణ, గౌటే సతీష్, గౌటే అరుణ్, గౌటే భాస్కర్, ఎనబోయిన వెంకటేష్, కప్పరి మహేష్, శివ అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## సుధీర్ కుమార్‌కు సేవా రత్న పురస్కారం



*ఆలేరు ఏప్రిల్ 13 ప్రభాతవార్త*

ఆలేరు మండలం సాయిగూడెం గ్రామానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త గంగదారి సుధీర్ కుమార్ కు జాతీయ సేవ రత్న పురస్కారం లభించింది. సామాజిక సేవలో విశిష్ట సేవలు అందించినందుకు గాను ఆయన ఈ అవార్డు అందుకున్నారు.తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో.. విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారి ఆధ్వర్యంలో జాతీయ సేవా రత్న అవార్డు 2025 జాబితాలో తనకు స్థానం దక్కింది.ఆదివారం హైదరాబాదులోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో జరిగిన విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జాతీయస్థాయి అవార్డు ప్రధానోత్సవం కార్యక్రమం సందర్భంగా తెలంగాణ శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, చేతుల మీదగా గంగదారి సుధీర్ కుమార్ ని శాలువాతో ఘనంగా సత్కరించి, ప్రశంస పత్రంతో పాటు జాతీయ సేవా రత్న అవార్డును అందజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్

## గోవుల పంపిణీ అవాస్తవం: ధ్యాన్ ఫౌండేషన్

*రాజాపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*

చల్లూరు గోశాలలో గోవుల పంపిణీ పూర్తిగా అవాస్తవమని, కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ధ్యాన్ ఫౌండేషన్ తెలిపింది. ఆదివారం మాట్లాడుతూ 2014 సంవత్సరంలో రాజపేట మండలం చల్లూరు గ్రామంలో స్థాపించిన గోశాలలో అక్రమ రవాణాలో కళేబరాలకు తరలించకుండా రక్షి ంచి గోషాలలో ఆవులను సంరక్షి స్తున్నట్లు ధ్యాన్ ఫౌండేషన్ మార్గదర్శక గురువు అశ్విని అన్నారు. గతంలో రైతులకు బర్రెలను ఉచితంగా పంపిణీ చేసినట్లు, ప్రస్తుతం ఇవ్వడం లేదని తెలిపారు. రైతులకు గోబర్‌ను అందజేస్తున్నట్లు వివరించారు.



## గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలి

*ఆలేరు ఏప్రిల్ 13 ప్రభాతవార్త*

పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలని సిపిఎం ఆలేరు పట్టణ కార్యదర్శి ఎంఎ ఇగ్బాల్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల వల్ల పరోక్షంగా ప్రభావం పడి నిత్యావాసర సరుకులు ధరలు ఆకాశాన్నంటాయని వెంటనే నియంత్రణ కోసం పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోరీగాడి రమేష్ బొప్పిడి యాదగిరి చెన్న రాజేష్ కాసుల నరేష్ మాదాని నవీన్ మోరీగాడి అశోక్ ఎండి మతిన్ ఎండి చెక్క పరశురాములు ఖలీల్ బర్ల



సిద్ధులు ఖడ్గం సుదర్శన్ సాయిని కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

## భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి

*రాజపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త*

రాజంపేట మండల కేంద్రంలోని అతి పురాతన, మహిమాన్విత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం లో హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం రాత్రి భజన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది. ఆలయ అర్చక స్వాములు సత్యనారాయణ దాస్ మహంతు, రామేశ్వర్ దాస్ మహంత్ లు పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు వేద ఆశీర్వచనం చేసే తీర్థ ప్రసాదాలు అందజేశారు. హనుమాన్ మాలాధారణ భక్తులు, రాజాపేట శ్రీ శివరామకృష్ణ భజన మండలి భక్తులు భజన కార్యక్రమాన్ని సాంప్రదాయంగా కొనసాగించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక స్వాములు సత్యనారాయణ దాస్ రామేశ్వర్ దాసులను చేనేత శాలువల తో సత్కరించారు. ప్రతి నెల శ్రీ స్వామివారి జన్మనక్షత్రం సందర్భంగా భజన కార్యక్రమం నిర్వహించుకుందామని ఆలయ అర్చకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.

## గొర్రెల పెంపకం దారుల ఎన్నికలు నిర్వహించాలి

*రాజాపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త*

శాస్త్రీయ పద్ధతిలో గొర్రెలు మేకలు పెంపకం పై అవగాహన పెంచుకుంటేనే ఆర్థికంగా ఎదుగుతామని సంఘం ప్రధాన కార్యదర్శి చిగుర్ల లింగం అన్నారు. ఆదివారం యాదగిరిగుట్టలో గొర్రెల సంక్షేమ సంఘం సమావేశం లో మాట్లాడుతూ గొర్రెల పెంపకం దారులంతా ఐక్యంగా ఉండి ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీలు పొందాలని అన్నారు. జీవాల పెంపకం దారులకు మేతకు ప్రభుత్వమే భూములలో అనుమతులు ఇవ్వాలన్నారు. గ్రామ పాదమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాలకు ప్రభుత్వం ఖర్చుతో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో గొర్రెలు మేకల మార్కెట్ యార్డులు ఏర్పాటు చేయాలని నగదు బదిలీ రూపంలో గొర్రెల పంపిణీ చేపట్టాలని కోరారు. గొర్రె కాపరులకు 10 లక్షల కేసు ఎక్స్రేషన్ వెంటనే అమలు చేయాలని 18 సంవత్సరాల నుండి ప్రతి గొల్ల కురుమను సొసైటీలో చేర్పించేందుకు కృషి చేయాలి అన్నారు. బీపీ మండల్ కమిషన్ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని భారతరత్నను




## రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



*ఆలేరు ఏప్రిల్ 13 ప్రభాతవార్త*

రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ అన్నారు. ఆదివారం ఆలేరు మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు. రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు చేసుకొనుటకు ఈనెల 14వ తేదీ చివరి రోజు అయినందున ఆసక్తి గల వారందరూ ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వార్డు ఆఫీసర్ సంధ్య, లావణ్య,బాల కుమార్, యాదగిరి, వెంకటేష్, రవి, కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు

## ప్రజల గురించి ఆలోచిస్తుంది బిజెపి మాత్రమే



*రాజాపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త*

కేవలం బిజెపి ప్రభుత్వం, ప్రధాని మోదీ మాత్రమే ప్రజల గురించి ఆలోచిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధి నిధులు అందిస్తున్నారని బీజేవైఎం జిల్లా నాయకులు బూర్గు రాజశేఖర్ రెడ్డి అన్నారు. గావ్ చలో బస్తి చలో కార్యక్రమంలో బేగంపేట గ్రామంలో ఉపాధిహామీ కూలీలను కలిసి వారితో మాట్లాడారు, కేంద్ర ప్రభుత్వం పథకాలు,లేబర్ ఇన్సూరెన్స్,పీఎం కిసాన్, రేషన్ బియ్యం లో కేంద్ర ప్రభుత్వం వాటా, ఎఫ్. సి. ఐ. మద్దతు ధరకు వడ్ల కొనుగోలు, గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిలో కేంద్ర ప్రభ్నుత్వ నిధులు వివరించారు. . ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ప్రసాద్, నాగరాజు,సందీప్ గౌడ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..బేగంపేట గ్రామానికి చెందిన చిక్కుడు పాండు తలకు గాయమై ఆసుపత్రిలో చేరగా అతనికి ఆపరేషన్ నిమిత్తం జెల్ల పరమేష్ యువసేన తరపున జెల్లా పరమేష్ 5000 రూపాయలు నగదు సహాయం చేశారు. గ్రామస్తులు కృతజ్ఞతలు చెప్పారు

## సామూహిక పారాయణం

*రాజాపేట, ఏప్రిల్ 13 ప్రభాతవా ర్త*



రాజపేట మండల కేంద్రంలోని మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి శ్రీ శ్రీమన్నారాయణ భక్తబృందం సామూ హిక పారాయణాలు చేపట్టారు. లలిత సహస్ర నామార్చనలు, శ్రీ వెంకటేశ్వర స్వామి స్తోత్రాలు , సహస్ర నామార్చనలు, హనుమాన్ చాలీసా, గాయత్రి మాత నామస్మరణ స్తోత్రాలు పటణం చేశారు. రాపాక భాగ్యలక్ష్మి ్మ, ఉప్పల స్వప్న, పెంట రజిత, చామకూర అరుణ, రాపాక వైష్ణవి తదితరులున్నారు. మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు.

# జిల్లాలో డీ జే లు పూర్తిగా నిషేధం

## అనుమతి లేకుండా సమావేశాలు నిర్వహిస్తే చర్యలుఎస్పి నరసింహా



ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ప్రజల భద్రత, శాంతిభద్రతల దృష్ట్యా సూర్యాపేట జిల్లాలో 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉన్నది, పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించరాదు కచ్చితంగా పోలీసుల అనుమతి తీసుకోవాలి, అనుమతులు లేకుండా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని జిల్లా ఎస్పీ నర్సింహ ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా డీజే లను పూర్తిగా నిషేధించడం జరిగినది, పండుగలు, పెండ్లిల్లు, ఇతర సందర్భాలలో డీజేలు ఉపయోగించవద్దు, పోలీసు నిభందనలు పాటించకుండా డీజే లు ఉపయోగిస్తే డీజే యజమానులపై, కార్యక్రమం నిర్వాహకులపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది, డీజే లు, వాహనాలను సీజ్ చేయడం జరుగుతుంది అన్నారు. ఎన్విరాన్మెంట్ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని అన్నారు. ప్రభలు నిషేధం, పండుగలు, సాంప్రదాయ ఉత్సవాలు జరిగేటప్పుడు ప్రభల, డాన్స్ ప్రోగ్రామ్ లంటు అశ్లీల నృత్యాలు, అసభ్యకరమైన డాన్సులు ప్రదర్శిస్తే ఇలాంటి వాటికి పాల్పడే వారిపై నిర్వాహకులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీజే ల వినియోగం వల్ల, మద్యం మత్తులో డాన్సులు నిర్వహించడం వల్ల గ్రామాలు పల్లెల్లో అశాంతి వాతావరణం, అలజడి వాతావరణం ఏర్పడుతుందని తద్వారా వర్గాల మధ్య గొడవలు, విభేదాలు ఏర్పడే అవకాశం ఉందని ఎస్పీ తెలిపారు. యువత అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి సంఘటనల్లో చాలా మంది యువత కేసుల్లో చిక్కుకుంటున్నారని భవిష్యత్తులో ఉద్యోగాలు పొందే విషయం విదేశాలకు వెళ్లే విషయంలో పోలీసుల నుండి అభ్యంతరాలు వస్తాయని తెలిపారు. మైకులను ఉపయోగించడానికి పోలీసుల అనుమతి తీసుకోవాలని అనుమతి ఉన్నప్పుడే మైకులు వినియోగించాలని అది కూడా నిర్ణీతమైన శబ్దాన్ని పెట్టుకోవాలి నిర్దేశమైన సమయంలో కార్యక్రమం ముగించుకోవాలి అన్నారు.ప్రతిరోజు నిత్యం రోడ్డు ప్రమాదాల బారిన పడుతూ చాలా మంది మృత్యువాత పడుత్ున్నారు, ప్రయాణ సమయంలో వాహనదారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వల్లనే ప్రమాదాలు నివారించవచ్చు అని ఎస్పీ అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు వినూత్న చర్యలు తీసుకుంటుందని, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిం్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలో 255 కిలో మీటర్ల మేర జాతీయ రహదారులు విస్తరించి ఉన్నాయని దీనిపై బ్లాక్ స్పాట్స్ గుర్తించామని, రోడ్డు భద్రత కమిటీ ఆధ్వర్యంలో ప్రమాద స్థలాల వద్ద నివారణ చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. ఈ జాతీయ రహదారులపై ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని జాతీయ రహదారులపై ర్యాష్, డ్రైవింగ్, ఓవర్ లోడ్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ చేస్తే రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని తెలిపారు. కాబట్టి వాహనదారులు పరిస్థితులకు అనుకూలంగా పరిమితులకు లోబడి వాహనాలు నడపాలన్నారు. తల్లిదండ్రులు, వాహన యాజమానులు జాగ్రత్తగా ఉండాలని పిల్లలకు, మైనర్లకు, మద్యం మత్తులో వాహనాలు నడిపే వారికి వాహనాలు ఇస్తే వీరి వల్ల ప్రమాదాలు జరుగుతాయి, ఇలా ప్రమాదాలు జరిగితే తల్లిదండ్రులపై, వాహన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# నెలాఖరుకు బునాది కాల్వ నిర్మాణ పనులు

## కేతిరెడ్డి కాల్వకు మరమ్మతులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలో బునాది కాల్వ పనులకు ఎప్రిల్ మాసంతనికి శంకుస్థాపన చేయనున్నట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.నీటిపారుదల శాఖా కేంద్ర కార్యాలయం జలసౌధలో ఆదివారం స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ తో కలసి నీటిపారుదల శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గాన్నీ సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వం ముందున్న కర్తవ్యమన్నారు.అందులో భాగంగ బునాదిగాని కాలువ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు నియోజకవర్గం మీదుగా పోతున్న ఎస్.ఆర్.ఎస్.పి కాలువకు లైనింగ్ ఏర్పాటు చేయడంతో పాటు జంగిల్ కటింగ్ కు నిర్ణయం తీసుకున్నామన్నారు.అంతే గాకుండా కేతిరెడ్డి కాలువకు మరమ్మతులు చేపట్టి 15 గ్రామాలకు చెందిన చెరువులను నింపనున్నట్లు ఆయన తెలిపారు.అదేవిధంగా అడ్డగూడూరు పరిధిలోని



మునాయికుంట,తాటిపాములలో చెక్ డ్యామ్ లు నిర్మించడంతో పాటు మోత్కుర్ బృందావన్ కాలువ లో పేరుకు పోయిన జంగిల్ కటింగ్ చెయ్యాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ సమిక్షా సమావేశంలో శాసనసభ్యులు మందుల సామ్యేల్ నీటిపారుదల శాఖా ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్ ఇ. ఎన్.సి అనిల్ కుమార్,సూర్యాపేట సి.ఇ రమేష్ బాబు,ఎస్.ఈ ధర్మతేజ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగ పరిరక్షణకు కృషి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట

)తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్య రంగ పరిరక్షణ కోసం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం టీఎస్ యుటిఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు నన్నే బోయిన సోమయ్య తెలిపారు. ఆదివారం టీఎస్ యుటిఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సంఘ కార్యాలయంలో టీఎస్ యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం దశాబ్ద కాలంగా టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, ప్రభుత్వ పాఠశాలల లో మౌలిక వసతుల కల్పన కోసం నాణ్యమైన, సమానమైన విద్య కోసం నిరంతరం కృషి చేసిందని తెలిపారు .దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ పదోన్నతు లను, బదిలీలను కల్పించడంలో నిరంతరం రాష్ట్ర ప్రభుత్వనికి ప్రాతి నిధ్యాలు, పోరాటాలు చేయడంలో కృషి చేసిందని తెలిపారు. రాబోయే కాలంలో నూతన పిఆర్సి సాధించడం లోనూ ఉద్యోగ ,ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న డి ఏ లను, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న జిపిఎఫ్ ,సరెండర్ లీవ్, పెన్షనర్స్ బకాయిలు,మెడికల్ బిల్లుల బకాయిలను ఇప్పించుట లో కృషి చేస్తుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో టి ఎస్ యు టి ఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జె యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కే అరుణ భారతి, జిల్లా కోశాధికారి జి వెంకటయ్య, జిల్లా కార్యదర్శిలు ధరావతు లాలు, డి శ్రీనివాసచారి, రాంపల్లి శ్రీను, చింత రెడ్డి వీరారెడ్డి, బండి పాపిరెడ్డి ,పులిచింతల కరుణకర్ రెడ్డి, ఏలే సీనయ్య, ఎం దయాకర్ , బి రామ్ జి,మేక వంశీ , ఎడ్ల గోపయ్య, కరుణాకర్ ,కడారి రాఘవులు ,ఎన్ సైదాతదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త



# భారత రాష్ట్ర సమితిలో చేరిక

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



కాంగ్రెస్ ప్రభుత్వము సంక్షేమ పథకాల అమల్లో విఫలమైందని ఇచ్చిన హామీలను సక్రమంగా కొనసాగించడం లేదని అసంతృప్తి చెందిన పలువురు కాంగ్రెస్ నా యకులు పార్టీని వీడుతున్నారు.ఈ క్రమంలోనే హుజుర్నగర్ నియోజకవర్గం పరిధిలోని గరిడేపల్లి మండలం పొనుగోడు మాజీ ఎంపీటీసీ మేళ్లచెరువు వెంకటరమణ ఆదివారం భారత రాష్ట్ర సమి పార్టీలో చేరారు. ఈ సందర్బంగా జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితిపార్టీ హుజుర్నగర్ నియోజకవర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహా రెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు మాశెట్టి శ్రీహరి, అధికార ప్రతినిధి రామ్ సైదులు, మాజీ సర్పంచ్ బొలిశెట్టి సుధీర్, నాయకులు అనంతు కర్ణాకర్ గౌడ్, అనంతు తరుణ్ గౌడ్, గుగులోతు కృష్ణ నాయక్ పాల్గొన్నారు.

# నేడు నియోజకవర్గస్థాయి సమావేశం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

సూర్యాపేట నియోజకవర్గస్థాయి భారత రాష్ట్ర సమితి కార్యకర్తల సమావేశం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నేడు ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నారు. మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా సమావేశంలో పాల్గొంటారు. పార్టీకి చెందిన మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ జెడ్పిటిసిలు మున్సిపల్ కౌన్సిలర్స్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్లు డైరెక్టర్లు వివిధ హోదాల్లో పార్టీ నాయకులు సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# పద్మశ్రీ వనజీవి రామయ్యకు కూసుమంచి ప్రెస్ క్లబ్ ఘన నివాళి..

కూసుమంచి, ఏప్రిల్ 12 (ప్రభాతవార్త)

: ప్రకృతి ప్రేమికుడు వనజీవి రామయ్య లేని లోటు తీర్చలేనిదని కూసుమంచి మండలం జర్నలిస్ట్ కమిటీ అధ్యక్షుడు పెండ్ర అంజయ్య, ప్రధాన కార్యదర్శి వెంకయ్య అన్నారు. ఈ సందర్భంగా శనివారం మండలకేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో వనజీవి రామయ్య మరణంపట్ల విచారం వ్యక్తంచేశారు. ఆయన ఆత్మకు శాంతిచేకూరలని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు ఒక ప్రకటనలో ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నామని కూసుమంచి జర్నలిస్టులు అన్నారు. గత కొంత కాలంగా పద్మశ్రీ వనజీవి రామయ్య అనారోగ్యంతో బాధపడుతూ.. ఖమ్మం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం పరమపదించారని తెలిపారు. కోటి మొక్కలు నాటి, వన వృద్ధికి పాటుపడిన ఆయన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం 2017లో పద్మశ్రీతో సత్కరించిందని వారు గుర్తు చేశారు. ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రామయ్య మరణ వార్త ప్రకృతి ప్రేమికులను కలిచి వేసిందని, ప్రకృతికే జీవం పోసిన వ్యక్తి ప్రకృతినుంచి, మన అందరి నుంచి విడిపోయిన విషాదం కన్నీటిని మిగిల్చిందని అన్నారు. సంతాపం ప్రకటించిన వారిలో కమిటీ బాధ్యులు రంజాన్ అలీ, కర్ణబాబు, గోవింద రెడ్డి, వెంకట్ రెడ్డి, కొండా శ్రీనివాస్ రావు, ఇరుగు శ్రీను, జిల్లపల్లి వెంకటేశ్వర్లు, రామబ్రహ్మాం, సతీష్, భార్గవ్, నాగార్జున, జనార్ధన్, వెంకటేష్, గరిణె నాగేశ్వరరావు, రమేష్, రాజేష్, తదితరులున్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడితేనే మనకు రక్ష

### ఎమ్మెల్యే నాగరాజు.

*హసన్ పర్తి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త.*

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంక హరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగం పరిరక్షణ యాత్రలో ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని రాజ్యాంగాన్ని మనం రక్షి ంచుకుంటేనే రాజ్యాంగం మనల్ని రక్షి స్తుందని తెలిపాడు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ స్టేట్ కో ఆర్డినేటర్ పులి అనిల్ కుమార్, జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ కేఆర్ దిలీప్ రాజ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, జై బాపు జై భీమ్ జై సంవిధాన్ డివిజన్ కో ఆర్డినేటర్ తోట పవన్ పాల్గొన్న ఈ యాత్రలో పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. యాత్ర అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, నినాదం గొప్ప నినాదామని అన్నారు. దేశానికి అహింసా మార్గంలో స్వాతంత్రం తీసుకువచ్చిన బాపు ను మర్చిపోతున్నారని, దేశంలో ప్రస్తుతం గాడ్సేల పాలన సాగుతోందని ఇది దేశానికి చాలా ప్రమాదామని తెలిపారు. బాపు గురించి, ఆయన ఔన్నత్యం గురించి భావితరాలకు తెలపాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. అలాగే దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన వ్యక్తి మన డాక్టర్ బిఆర్ అంబేద్కర్, ఆయనను అన్ని దేశాలు ప్రపంచ మేధావిగా అభివర్ణింస్తుంటే బీజేపీ వాళ్ళు దాన్ని అంగీకరించడం లేదని ఆరోపించారు. ఎందుకంటే వాళ్లకు కులం అడ్డువస్తుందని అందుకే వాళ్ళు జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. అంబేద్కర్ గారు రాజ్యాంగం ద్వారా అందించిన హక్కులు, రిజర్వేషన్లు కల్పించకపోతే దేశం ఏనాడో చీలిపోయేదని తెలిపారు. రాజ్యాంగం పైన దాడి జరుగుతోందని, రాజ్యాంగంలో మార్పులు చేయాలని, రాజ్యాంగాన్ని మొత్తమే మార్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇది చాలా ప్రమాదమని రాజ్యాంగాన్ని మనం కాపాడుకుంటే రాజ్యాంగం మనల్ని కాపాడుతుందని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం మనందరం కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రతీ ఒక కాంగ్రెస్ కార్యకర్త సమన్వయంతో కలసి



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

*హసన్ పర్తి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త.*



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 55వ డివిజన్ రామారం ప్రాంతానికి చెందిన అటికం ఎర్రగట్టు ఇటీవల గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకున్న వర్ధన పేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఆదివారం మృతుడి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి పెల్లి చేశాడు. ఎమ్మెల్యే డివిజన్ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గడ్డం శివరాం ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దర్జాగా ఫుట్ పాత్ ల కబ్జా

**అడ్డూఅదుపు లేకుండా వ్యాపార నిర్వహణ**

**ఫుట్ పాత్ లను ఆక్రమించి లక్షల సొమ్ము చేసుకుంటున్న వైనం**

**పట్టించుకోని పోలీసులు**

**పండ్ల వ్యాపారుల ఆగడాలు**

*( పరకాల ప్రభాత వార్త)*

పరకాల పట్టణంలోని ప్రధాన రోడ్డులో పండ్ల వ్యాపారం చేస్తూ లక్షలు గడిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోజురోజుకు ఫుట్ పాత్ లు ఆక్రమణలు జోరందుకుంటున్నా పట్టించుకున్న నాథుడే కరువయ్యాడని పట్టణ వాసులు ఆరోపిస్తున్నారు. ఇరుకైన రోడ్డులో వ్యాపారాలు నిర్వహిస్తూ దుకాణాల ముందు ఫుట్ పాత్ లను సైతం ఆక్రమించారు. ఫుట్ ఫాత్ బిజినెస్ కారణంగా ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. రోడ్డుకు ఇరువైపులా వినియోగదారులు తమ ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లను పార్కింగ్ చేస్తున్నారు. వాణిజ్య సముదాయాలకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యం లేకపోవడం, ఫుట్ పాత్ లు ఆక్రమణలకు గురవ్వడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. అంతరాయం వల్ల స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమోతుంది. ఫుట్ పాత్ ఆక్రమణల వల్ల పాదచారులు ఆందోళనలు అధికం కావడం పరిపాటిగా మారింది.. పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిబంధనలు మాకు వర్తించవు పండ్ల వ్యాపారుల ఆగడాలు శృతిమించిపోతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్న ఇవేవీ పట్టనట్లు వ్యాపారులు యథేచ్ఛగా నిబంధనలను అతిక్రమిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా పుట్ పాత్ లపై వ్యాపారం నిర్వహించడమే కాకుండా, వినియోగదారులను అడ్డగిస్తూ వికృత చేష్టలు చేస్తున్నారని పలువురు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు పోలీసులు వ్యాపారులపై నిఘా ఉంచి సరైన మార్గంలో వ్యాపారం చేసుకునే విధంగా కఠినంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు. పుట్ పాత్ ఆక్రమణలను తొలగింప చేసి వాహనాలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.



## గడువు ముగుస్తుండగా యువత గుండెల్లో గుబులు!!

**ఈ నెల చివరి వరకు పొడిగించాలని నిరుద్యోగ యువత విజ్ఞప్తి**

*(పరకాల ప్రభాత వార్త)*

నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాస్ యువ కేంద్రం ద్వారా రుణం పొందాలనే ఆశతో మీసేవ కేంద్రాల చుట్టూ ప్రదక్షి ణలు చేస్తున్నారు. యువ త వారి ఆశలపై నీళ్లు చల్లేలా గత రెండు రోజులుగా మీసేవ సెంటర్లల్లో సర్వర్ మొరాయిస్తోంది. దీంతో గడువు సమీపిస్తుండటంతో ఏం చేయాలో పాలుపోని స్థితిలో యువత తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మండు టెండలో గ్రామాల నుంచి వచ్చిన యువతీ, యువకులు సర్వర్ మొరాయి స్తుండడంతో దిక్కుతోచని స్థితిలో వెనుదిరుగుతున్నారు. ఇప్పటికే కుల, ఆదాయ ధృవపత్రాలు సకాలంలో అందక సతమతమవుతున్న నిరుద్యో గులకు, ఈ సర్వర్ సమస్య మరింత గుదిబండలా మారింది. కనీసం నెట్ వర్క్ సక్రమంగా ఉన్నా కొంతమంది అయిన దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేదని వారు వాపోతున్నారు. ఇక మిగిలింది కేవలం రెండు రోజులే. అందులో ఆదివారం సెలవు దినం కాగా, సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దీంతో మీసేవ కేంద్రాలకు భారీగా తరలివచ్చిన యువత సర్వర్ బిజీగా ఉండటంతో నిస్సహాయంగా ఎదురుచూస్తున్నారు. ఇన్ని ఆశలతో లోన్ కోసం ఎదురుచూస్తున్నాం! సర్వర్ సరిగా లేకపోతే మేమెలా దరఖాస్తు చేసుకోవాలి? ప్రభుత్వం ఇచ్చిన గడువు కూడా దగ్గరపడుతోంది. మాకు వేరే దిక్కు లేదు. అంటూ తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. నిరుద్యోగ యువతీ, యువకులు. గడువు ముగియడానికి కేవలం కొద్ది గంటలే ఉండటంతో, అర్హులైన నిరుద్యోగ యువత రుణం కోసం దరఖాస్తు చేసుకోలేకపోతారేమోనని భయపడు తున్నారు. ఈ నేపథ్యంలో, ప్రభుత్వం వెంటనే స్పందించి మీసేవ కేంద్రా ల్లోని సర్వర్ సమస్యను పరిష్కరించాలని, దరఖాస్తు గడువును కనీసం ఈ నెల చివరి వరకు పొడిగించాలని నిరుద్యోగ యువత విజ్ఞప్తి చేస్తున్నారు. లేకపోతే, ఎన్నో ఆశలు పెట్టుకున్న తమ భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతుందని వారు ఆందోళన చెందుతున్నారు.

## గాంవ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమానికి విశేష స్పందన

*పరకాల ఏప్రిల్ 13 (ప్రభాత వార్త)*

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడుస్తుందని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్ అన్నారు. ఆదివారం పరకాల మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డులో గాంవ్ ఛలో బస్తీ ఛలో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మహిళలు, పట్టణ పెద్దలతో రచ్చ బండ కార్యక్రమంలో జయంత్ లాల్ మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ చేపట్టిన గాంవ్ ఛలో బస్తీ ఛలో కార్యక్రమంలో ఉన్న సమస్యలు తెలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేషమైన స్పందన లభిస్తుందని తెలిపారు. వీధి లైట్లు, ఇంటింటికి ఇచ్చే గ్యాస్ కనెక్షన్స్, రోడ్ల నిర్మాణం, ఉచిత ఎరువుల వాడకం, ఫసల్ భీమా పథకం, ఆయుష్మాన్ భారత్ వంటి అనేక అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వం ద్వారానే జరుగుతున్నాయని ఆయపేర్కొన్నారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అభివృద్ధి కోసం చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు. భవిష్యత్ లో తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ 1వ వార్డు నాయకులు దుబాసి కృష్ణ ప్రసాద్ , బొచ్చు శ్రీనివాస్, బొచ్చు నరేందర్ , పాలకుర్తి ప్రతాప్ , జిల్లెల రాజ్ కుమార్ , పున్నం అశోక్ , రాపాక వంశీ , ఆకుల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



## మడతపల్లిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*రేగొండ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :*

మండలంలోని మడతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 199697 లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివార ఘనంగా నిర్వహించుకున్నారు. అప్పుడు చదువు చెప్పిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటన గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. ప్రస్తుతం ఎవరెవరు ఏ ఏ రంగాలలో స్థిరపడ్డారు ఒకరికొకరు చెప్పుకున్నారు. ఇప్పటినుండి అందరం ఆపదలో సంపదలో కలిసిమెలిసి ఉండాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ



## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి!!

**బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ రజాక్**

*పరకాల ఏప్రిల్ 13 (ప్రభాత వార్త)*

కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరు సమానమేనని ది శా నిర్దేశం చేసిన వ్యక్తి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ రజాక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే భిన్నంగా భారతదేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అహింసా మార్గంను ఎంచుకుని పరిపాలన వ్యవస్థను మార్చడంతో పాటు సమానత్వం పై ప్రత్యేక శ్రద్ధ చూపించారన్నారు. అప్పుడే రాజ్యాంగాన్ని రచించారు. గ్రామాల్లో కుల మత అనే భేదాలు లేకుండా అందరూ సమానమే అనే విధానాన్ని తీసుకొచ్చారన్నారు. భారతీయులకు ఆరాధుడు బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తితో నేటి యువత ముందుకు వెళ్లాలని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. ఎన్నో దేశాల నుంచి తిరిగి రాబోయే కాలంలో కావాల్సిన అన్ని కులమతాలకు అతీతంగా సమానంగా రాజ్యాంగాన్ని మనకు రాసిచ్చిన గొప్ప నాయకుడని, అంబేద్కర్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అని అన్నారు.



## పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ రామయ్యకు ఘన నివాళి

భువనగిరి రూరల్ ఏప్రిల్ 13 ప్రభాతవార్త



:వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ ఆధ్వర్యంలో ఆదివారం దరిపల్లి రామయ్యకు ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ దరిపల్లి రామయ్య ను వనజీవి రామయ్య గా పిలుస్తూ ఉంటారని,మొక్కలు నాటడానికి చెట్ల సంరక్షణకు తన జీవితాన్ని దారబోసిన అసాధారణ ప్రకృతి ప్రేమికుడు, పచ్చని వనాల కోసం ఆరు దశాబ్దాల పాటు పరితపించిన మహనీయుడు తన ఇంటి పేరుని వనజీవిగా మార్చుకున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ దరిపల్లి రామయ్య అని అన్నారు. దరిపల్లి అనంత రాములు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కరస్పాండెంట్ డాక్టర్ దరిపల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ మా కుమ్మరి ముద్దుబిడ్డ, మట్టిలో మాణిక్యం పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య నాకు ఊహ తెలిసిన అప్పటినుంచి మొక్కలు నాటాలి, మొక్కలు పెంచాలి, మొక్కలను సంరక్షి ంచాలని, రామయ్య గా ఎండాకాలం సమయంలో వృక్షాల నుంచి కిందపడిన విత్తనాలు సేకరించి వాటిని భద్రపరచి తొలకరి చినుకులు పడ్డప్పుడు కొండలు, గుట్టలు, లోయలు, నీటి సౌకర్యం ఉండే దగ్గర, సాగర్ కెనాల్ పక్కన విత్తనాలను వెదజల్లి పరితపించేవాడు.నిజమైన భూమి పుత్రుడు అని పర్యావరణ పరిరక్షణలో ఆయనది నిస్వార్థ సేవ అని, వృక్షో రక్షతి రక్షి తః అనే నినాదాన్ని తన శరీరంలో భాగంగా చేసుకుని కోటికి పైగా మొక్కలను నాటి, ప్రపంచానికి పచ్చదనం యొక్క ప్రాధాన్యాన్ని చాటిచెప్పారు. నేటి తరానికి ఆయన ఆదర్శప్రాయులు అని ప్రకృతి పర్యావరణం లేనిది మానవ మనుగడ లేదనే సిద్ధాంతాన్ని వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య గారు బలంగా నమ్మారని, ఒక వ్యక్తిగా మొక్కలు నాటడం ప్రారంభించి మొత్తంగా సమాజాన్ని ప్రభావితం చేసి తదనంతరం వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య పార్థివ దేహానికి ఖమ్మం జిల్లా పల్లెగూడెం రెడ్డిపల్లి పల్లె ప్రకృతి వనం వైకుంఠ దామం నందు అంతిమ వీడ్కోలు చేసి నివాళులు అర్పించి సంతాపం తెలియజేశారు. వారి భార్యా పిల్లలకు మనోధైర్యాన్ని నింపి ఎప్పుడూ మీకు తోడుగా ఉంటామని అన్నారు. ఆయనకు గుర్తుగా అతని సమాధి వద్ద ఒక మొక్కను నాటారు. ఈ లోకం విడిచి వెళ్లినప్పటికీ అతని ఆత్మ ప్రతి మొక్కలోను ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెయిన్ బో సంస్థ, హైదరాబాద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లెల మాధవరావు, రిటైర్డ్ సింగరేణి ఎంప్లాయ్, ఖమ్మం జిల్లా కుమ్మరి సంఘం నాయకులు మల్లెల లక్ష్మీ ్మపతి, వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య శిష్యులు వృక్ష ప్రేమికులు, స్వచ్ఛ ప్లాంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సురేష్ గుప్తా తోపాటు వరంగల్ జిల్లా నుండి దేశం కోసం ప్రకాష్, నిజామాబాద్ నుండి గ్రీన్ జనార్దన్, నల్గొండ సిరిసిల్ల జిల్లా నుండి ప్రకృతి ప్రకాష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి రాజశేఖర్ పాల్గొన్నారు.

## దాయం విక్రమ్ రెడ్డి మరణం తుంగతుర్తి ప్రాంత ప్రజలకు తీవ్ర నష్టం

తుంగతుర్తి.ఏప్రిల్ 13. ప్రభాతవార్త



తిరుమలగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్.వెంపటి గ్రామ మాజీ సర్పంచ దాయం విక్రం రెడ్డి మరణం తుంగతుర్తి ప్రాంత ప్రజలకు తీవ్ర నష్టమని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు ఆదివారం మండల పరిధిలోనివెంపటి గ్రామంలో విక్రమ్ రెడ్డి నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు ముఖ్యంగా వెంపటి గ్రామానికి వెన్నంటి ఉంటూ తన జీవితమంతా ప్రజల కోసమే పరితపించిన వ్యక్తి అని ఆయన అన్నారు కమ్యూనిస్టు ఉద్యమ కుటుంబం నుండి వచ్చిన అతను కొన్ని సంవత్సరాల తర్వాత రాజకీయ పరిణామాల కారణంగా వివిధ పార్టీలు మారిన అతని ఆశయం పేద మధ్యతరగతి వర్గాల అభ్యున్నతి కోసమే ఆరాటపడే వారిని అతని జీవితం ఈ ప్రాంత ప్రజలకు ఆదర్శంగా ఉంటుందని కొనియాడారు తాను పదవులు పొందిన నిరాడంబరమైన జీవితాన్ని గడుపుతూ ఏనాడు పదవులను అడ్డం పెట్టుకొని తాను నాయకునిగా కొనసాగలేదని ప్రజల బాగు కోసమే తాను పదవులు పొందాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు జిల్లా కమిటీ సభ్యుడు బుర్ర శ్రీనివాస్ అర్వపల్లి మండల క కార్యదర్శి వజ్జె శ్రీనివాస్ మండల కమిటీ సభ్యులు ముత్తయ్య విష్ణుమూర్తి గోవిందా వారి యాదగిరి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# నేడు నియోజకవర్గ స్థాయి సమావేశం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

సూర్యాపేట నియోజకవర్గస్థాయి భారత రాష్ట్ర సమితి కార్యకర్తల సమావేశం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నేడు ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నారు. మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా సమావేశంలో పాల్గొంటారు. పార్టీకి చెందిన మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ జెడ్పిటిసిలు మున్సిపల్ కౌన్సిలర్స్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్లు డైరెక్టర్లు వివిధ హోదాల్లో పార్టీ నాయకులు సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

ఆత్మకూర్(ఎం) ఏప్రిల్ 13 ప్రభాతవార్త:



మండలంలోని పల్లెర్ల గ్రామానికి చెందిన సరోజనకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో మంజూరైన రూ.55000 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును తాజా మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా బాధితురాలికి చెక్కును ఆదివారం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సామ నల్లారెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ మంటి పెళ్లి మత్స్యగిరి, యూత్ కాంగ్రెస్ నాయకులు గుండెబోయిన నవీన్, వస్పరి కిరణ్, దుర్గం మచ్చగిరి, మేడి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## 27న వరంగల్లో జరగనున్న బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

తుంగతుర్తి. ఏప్రిల్ 13. ప్రభాతవార్త

వరంగల్ జిల్లాలో ఈనెల 27న బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులకు మాజీ శాసనసభ్యుడు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రాల్లోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం .కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు చేస్తున్న ప్రజా వ్యతిరేక పాలన ప్రజలు గమనిస్తున్నారని ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్ పాలన పట్ల విసిగిపోయారని అన్నారు. తెలంగాణ సాధకుడు తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరుకానున్న ఈ భారీ బహిరంగ సభ విజయవంతంతో కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీల గుండెల్లో రైళ్లు పరిగెత్తాలని ఆ దిశగా పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య జిల్లా నాయకులు కేతిరెడ్డి గోపాల్ రెడ్డి గుండ గాని రాములు గౌడ్ గాజుల యాదగిరి రమేష్ గౌడ్ గోపగాని శ్రీనివాస్ లతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ చదువుతున్న పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం

తుంగతుర్తి.ఏప్రిల్ 13. ప్రభాతవార్త

తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామానికి చెందిన బుద్ధ కనక శ్రీ హైదరాబాదులోని జేఎన్టీయూలో బీటెక్ రెండవ సంవత్సరం చదువుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్న తీరు కు స్పందించిన తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ లక్ష రూపాయల విలువచేసే లాప్టాప్ 30000 రూపాయలు నగదును ఆదివారం అందజేశారు . ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రైజ్ ఇండియా ఇండియా స్వచ్ఛంద సంస్థ వారి సహకారంతో వారికి సహాయ సహకారాలు అందించామని అలాగే వారి ఉన్నత విద్య సైతం స్వచ్ఛంద సంస్థ తోడుగా ఉంటుందని తెలిపారు. నిరుపేద విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువుల్లో బాగా రాణించాలని మంచి ఉద్యోగాలు పొందాలని అన్నారు. ఏ ప్రాంతం వారైనా పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడంలో తాము ఎల్లవేళలా ముందుంటామని అన్నారు. విద్యార్థిని కనకశ్రీకి మూడు సంవత్సరాల మెస్ చార్జీలు చెల్లించడానికి తాము పూర్తి బాధ్యత తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ రమేష్ గౌడ్ గోపగాని శ్రీనివాస్. శ్యాంసుందర్. పూర్ణ నాయక్. మాజీ ఎంపిటిసి రవి నాయక్ లతోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జిల్లాలో అకాల వర్షం, ఈదురు గాలులు

### తిరుమలగిరి మండలంలో వడగండ్ల వాన నేలకొరిగిన వరి పైర్లు, తడిసిన ధాన్యం రాశులు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఎండలు మండుతున్నాయి. ఆదివారం తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి అకాల వర్షం కురిసింది. దీనికి తోడు ఈదురు గాలులు విపరీతంగా వీచాయి. సూర్యాపేట పట్టణంలో గాలి దుమారానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. రహదారులన్నీ దుమ్ము దూళితో నిండిపోయాయి. వాహనాల రాకపోకలకు కొంత మేరకు ఇబ్బంది కలిగింది. సూర్యాపేట మండలంలోని పలు గ్రామాల్లో అకాల వర్షానికి దాన్యపురాశులు తడిచాయి. రైతులు అప్రమత్తమై ధాన్యం రాశులపై పట్టాలు కప్పారు. పెన్పహాడ్, నూతనకల్, మోతే, మునగాల, నడిగూడెం, అనంతగిరి, చిలుకూరు, గరిడేపల్లి, నేరేడుచర్ల తదితర మండలాల్లో కూడా ఈదురు గాలులు వీచాయి. అకాల వర్షం కురిసింది. తిరుమలగిరి మండల పరిధిలోని పలు గ్రామాల్లో వడగండ్ల వాన పడింది. వరి పైర్లు నేల కోరిగాయి. కళ్లల్లో ఉంచిన ధాన్యం తడిసింది. ధాన్యం రంగు మారుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. తిరుమలగిరి మండలంలో పెద్ద ఎత్తున వడగండ్లు పడ్డాయి. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురవడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ధాన్యం రాశులు తడవడం వడగండ్లు పడడంతో రైతులు ఆరుగాలము కష్టించి పండించిన పంటకు నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వడగండ్లు పడి దెబ్బతిన్న వరి పంటను అధికారులు పరిశీలించాలని జరిగిన నష్టాన్ని అంచనా వేసి న్యాయం చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు. రహదారులపై చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. దీంతో రాకపోకలకు ఇబ్బంది కలిగింది. నడిగూడెం మండలంలో పలు గ్రామాలకు వెళ్లే రహదారులపై చెట్లు విరిగిపడ్డాయి. రహదారులపై ఉంచిన దాన్యపు రాశులు తడిచాయి. అప్రమత్తమైన రైతులు పట్టాలు కప్పి ధాన్యం తడవకుండా చర్యలు తీసుకున్నారు. రెండు గంటల పాటు ఈదురు గాలులు బీభత్సాన్ని సృష్టించాయి. విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడింది. పలు గృహాలపై రేకులు లేచిపడ్డాయి. పూరి గుడిసెలపై ఉన్న కప్పు లేచింది. ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షం రావడం ఈదురు గాలులు వీచడంతో తీవ్రంగా నష్ట పోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# బీబీనగర్ లో మెగా జాబ్ మేళా... 212 మందికి ఉద్యోగ అవకాశాలు

*బీబీనగర్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:*








చదువుకొని ఉద్యోగం లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుద్యోగులకు.. కష్టపడేందుకు సిద్ధంగా ఉన్నవారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముందుకు వచ్చారు.. బిజెపి యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి తరుణ్ రెడ్డి. బీబీనగర్ మండల కేంద్రంలోని లిటిల్ బర్డ్స్ హై స్కూల్ ఆవరణలో 63 కంపెనీలతో 1500 మందికి ఉద్యోగాలు కల్పించే గుణ సంకల్పంతో ఆదివారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాలలోపు 10వ తరగతి నుండి పై చదువులు చదువుకున్న నిరుద్యోగులకు ఐటీ, ఐటిఎస్, కోర్, ఫార్మా, బ్యాంకింగ్, హాస్పిటల్, నర్సింగ్, రిటైల్, ఎఫ్ఎంసిజి మేనేజ్మెంట్ తదితర రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కంపెనీల ప్రతినిధులతో ప్రత్యక్ష ఇంటర్వ్యూలు నిర్వహించి, సుమారు 212 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. మరో 150 మందికి రెండవ విడతలో ఉద్యోగాలు కల్పించేందుకు ఆయా కంపెనీ ప్రతినిధులు అవకాశాలు కల్పించారు. ఈ మెగా జాబ్ మేళాను మాజీ ఎమ్మెల్సీ నరపరాజు రాంచందర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. జాబ్ మేళాల ద్వారా నిరుద్యోగులైన యువతకు మేలు జరుగుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగ యువతకు సహకారం అందించాలని తరుణ్ రెడ్డిని కోరారు.యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కృషి....నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని బిజెపి యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి తరుణ్ రెడ్డి పేర్కొన్నారు. ఎలాంటి రాత పరీక్షలు లేకుండానే ఉద్యోగాలు కల్పించాలని లక్ష ్యంతో 63 కంపెనీల ప్రతినిధులతో ఈ మెగా జాబ్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. పలు గ్రామాల నుండి సుమారు 1200 మంది నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాకు హాజరైనట్లు తెలిపారు. అనంతరం కంపెనీలు ఉద్యోగాలు సాధించిన వారికి ఉద్యోగ పత్రాలను జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు పివి శ్యాంసుందర్ రావు అందజేశారు. ఈ సందర్భంగా శ్యాంసుందర్ రావు మాట్లాడుతూ ఇలాంటి జాబ్ మేళలు నిర్వహించడం పట్ల అంబటి తరుణ్ రెడ్డిని అభినందించారు. ఇలాంటి ఉద్యోగం అయిన ద్వారా అనేకమంది నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగాలు సాధించిన పలువురు యువతీ యువకులు ఆనందం ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎన్. రమేష్, బిజెపి యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పొట్ట నవీన్ కుమార్, అల్లూరి శ్యామ్, బారిగల రవి, విశ్వనాథ్, బానోత్ శ్రీను, బాలు, బిచ్చ వెంకట్, విజయ్, మాజీ ఎంపిటిసి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవి అనేది ఒక బాధ్యత

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

*చౌటుప్పల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త*





పదవి అనేది ఒక బాధ్యత అని, ఆ బాధ్యతను గుర్తించి ప్రజలకు మేలు చేయడాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముక్య అతిధులుగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిలతో కలిసి రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం నూతన కమిటీ చైర్మన్‌గా ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్‌గా ఆకుల ఇంద్రసేనారెడ్డిలతో పాటు డైరెక్టర్లుగా బోయ వెంకటేశం, కరంటోతు శంకర్, ఢిల్లీ చంద్రకళ, చప్పిడి సంజీవరెడ్డి, కాటెపల్లి నవీన్‌గౌడ్, మహ్మద్ గౌస్‌ఖాన్, చిమ్ముల వెంకట్‌రెడ్డి, పబ్బు శ్రీకాంత్, మర్రి రిజిరెడ్డి, సుర్వి వెంకటేశం, దాచెపల్లి విజయ్, గజ్జల కృష్ణమూర్తి, వెలిమినేడు సింగిల్‌విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డిలతో మార్కెట్ కార్యదర్శి వేముల రవీందర్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తాను ఏ నాడు పదవులు, డబ్బుల కోసం ఆటార పడలేదని, ప్రజా సంక్షేమం, పార్టీ కోసం పనిచేసే కార్యకర్తల సంక్షేమానకై పాటుపడ్డామన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో పార్లమెంట్ స్థానాలకు రాష్ట్ర మంత్రులను ఇంచార్జీగా నియమించిన అధిష్టానం భువనగిరి పార్లమెంట్‌కు ఎమ్మెల్యేను అయిన తనను ఇంచార్జీగా నియమించారన్నారు. తన సత్తాను మరోసారి చాటుకుని భారీ ఆధిక్యంతో చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని ఎంపీగా గెలిపించుకున్నామన్నారు. మంత్రులను ఇంచార్జీలుగా నియమించిన స్థానాల్లో ఎంపీలు ఓటమి చెందారని, తనకు ఏ పదవి లేకున్నా సమర్ధవంతంగా పనిచేసి భారీ విజయాన్ని సాధించామన్నారు. 30 ఏళ్ల పాటు మంత్రి పదవిని అనుభవించిన జానారెడ్డి నేడు ధర్మరాజుగా వ్యవహారించాల్సింది పోయి దృతరాష్ట్రుడిగా వ్యవహారించడం సరికాదన్నారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు, ప్రజా సమస్యలపై రాజగోపాల్‌రెడ్డికి సంపూర్ణ అవగాహన ఉందని, తన సొంత నిధులను సైతం వెచ్చించి ఈ ప్రాంతానికి పిల్లాయిపల్లి కాలువ ద్వారా సాగునీరు అందించిన ఘనత ఆనకే దక్కిందన్నారు. చౌటుప్పల్ మార్కెట్‌లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం కోసం తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. భువనగిరి, నకిరేకల్ ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, వేముల వీరేశంలు మాట్లాడుతూ మూసీ జలాలను సాగునీటి వనరుల కోసం వినియోగించుకునేందుకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. తమకు రాజగోపాల్‌రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో క్యాప్టన్‌గా వ్యవహారించారని, అతడి మంత్రి వదవి కోసం ఎంపీ చామల క్యాప్టన్‌గా వ్యవహారిస్తే తాము అతడి వెంట నడవడానికి సిద్దంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ ఎంపిపి చిక్కా నర్సింహా, తాడూరి వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బడుగు మాణిక్యం, మునుగోడు నియొజవకర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమన్వకర్త పబ్బు రాజుగౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, మాజీ కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, ఎండి.బాబా షరీఫ్, రామాలయం చైర్మన్ బొబ్బిళ్ల మురళి, మొగుదాల రమేష్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజవకర్గ ప్రధాన కార్యదర్శి కంచరకుంట్ల రాంరెడ్డి, పెద్దగోని రమేష్‌గౌడ్, బత్తుల విప్లవ్‌కుమార్‌తో పాటు పెద్ద సంక్యలో కాంగ్రెస్ మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్, పెట్రో ధరలను వెంటనే తగ్గించాలి

## సిపిఎం

*చౌటుప్పల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త*

పెంచిన గ్యాస్, పెట్రో ధరలతో పేద, సామాన్య ప్రజలపై పెనుభారం పడుతుందని, వెంటనే స్పందించి కేంద్ర ప్రభుత్వం ధరలను తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని జాతీయ రహదారిపై పెంచిన ధరలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గ్యాస్ ధర రూ.50 పెంచడం సరికాదన్నారు. పెంచిన ధరలను తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగదేవి సైదులు, పట్టణ కార్యదర్శి గోశిక కరుణాకర్, రాగీరు కిష్టయ్య, చీరిక సంజీవరెడ్డి, బోయ యాదయ్య, పొట్ట శ్రీను, పల్లె మధుకృష్ణ, కొండ శ్రీశైలం, ఆదిమూలం నందీశ్వర్, రత్నం శ్రీకాంత్, నేరెడు మహేష్, బాలగోని బాలరాజు, శేఖర్, సాలయ్య తదితరులున్నారు.

